THE ANDHRA PATRIKA, MADRAS.



పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0.
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO.

317749

డైరెక్టరీ రేడియోలలో
నాణ్యతకూ నాజూకుకూ
ముద్రల్
రేడియోలపై మీండు వెప్పారి
ఏజంట్లుగా కనిపించుగోరేవారు:
పి వరహాలస్వామి రేడియో స్టోర్సు,
పీరాం. (M S M) కు వ్రాయండి
మద్రాసు రాజధానికి సోల్ డిస్ట్రిబ్యూటర్లు.

Regd No M 1118 సంపుటం 37. సంచిక నెం 122 వికృతి సం॥ విజాషాఢ బ॥ ద్వితీయ సోమవారం 31-7-1950 విడిపత్రిక వెల 1 అణా.

'కొరియా యుద్ధంలో విషమ ఘట్టం:' అమెరికన్ సేనాని ప్రకటన

ఘనా అంతిమ విజయం తమదేనని లెఫ్టినెంట్ జనరల్ వాకర్ దృఢ విశ్వాసం

"దక్షిణ కొరియాది ఎంత అసమర్థపు ప్రభుత్వమైనా ఉత్తర కొరియన్లు సాగిస్తున్నది దురాక్రమణే:" అట్లీ ఉద్ఘాటన

టాంటన్, (సోమర్సెట్) జులై 29 "దక్షిణ కొరియా ప్రభుత్వం ఎట్టి అసమర్థపు ప్రభుత్వం అని అంగీకరించినా, ఉత్తర కొరియన్ సైన్యాలు దక్షిణ కొరియామీద జరిపిన దాడి దురాక్రమణే అనిపించుకుంటుందిగాని ఆ కారణంగా ఇది దురాక్రమణ కాకుండా పోదు, వాళ్లు జరిపిన చర్యను ఈ కారణంతో సమర్థించడానికి అణుమాత్రమూ నావకాశం లేదు" అని బ్రిటిష్ ప్రధానమంత్రి క్లిమెంట్ అట్లీ ఈవేళ ఇక్కడ [illegible] వందలమంది ప్రజలతో కూడిన మహాజన సమావేశంలో ఉపన్యసిస్తూ ఉద్ఘాటించాడు

[illegible] సంయుక్తరాజ్యసమితి భద్రతామండలి సమావేశం సంగా పనులు చేయటం ఈ వాడు తిట్టిస్థించింది, సమితిని ధిక్కరించి ఒకరాజ్యం ఇతర రాజ్యంపై దురాక్రమణ జరుపుతూ [illegible] ఈ వాడు మనం చూస్తున్నాము [illegible] ఈ దురాక్రమణదర్యను సమర్థించడానికి వివిధాల వాదోపవాదాలను పాటుపడు లేకటానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. కాని నిజం ఆలోచిస్తే, ఈ వాదాలన్నీ [illegible] నిలవ్వు దక్షిణ కొరియా ప్రభుత్వం అంచిదికాదని తిన్నగా పనిచేయటం [illegible] మీరు ఆక్షేపించవచ్చును. ఈ ఆక్షేపణలో నేనూ పాలుపంచుకొంటాను. కాని అంతమాత్రం చేత ఉత్తర కొరియా జరిపించిన దురాక్రమణ కాకుండా పోదు ఒకమనిషి తీలం పడికాదని మరొకడువచ్చి కాణ్ణి ఒక కొడ మెడపినికి చంపితే, అది హత్య కింద పోతుందా? ఆ హత్యను మనం సమర్థిస్తామా?

కాని కమ్యూనిస్టు ప్రభుత్వానికి భద్రతా మండలిలో ప్రాతినిధ్యం ఇవ్వలేదని కూడా మరొకారణం మీరు చూపవచ్చును. కాని ఆచేత ఉత్తర కొరియా జరిపిన చర్య స్వభావం మాత్రం ఏ విధంగాను

శేష పేజీ చూడుడు

అమెరికన్ సేనలు ఇక వెనుకంజ వేయరాదని హెచ్చరిక

జేగురు దిశగా కమ్యూనిస్టు విజృంభణ: కొచాంగ్ ఉత్తరకొరియన్ల వశం

జనరల్ మెకార్థర్ కార్యాలయం కొరియా, జులై 30

"కొరియా యుద్ధం ఇప్పుడు విషమఘట్టాన్ని చేరుకున్నది," అని లెఫ్టినెంట్ జనరల్ వాకర్ నేడు వెల్లడిచేస్తూ అదనపుబలాలు వచ్చేదాకా అమెరికన్ బలాలు శత్రువును నిలువరించి పోరాడగలవని ఉద్ఘాటించారు

"ప్రాణాలకు తెగించి పోరాడండి"

మెకార్థర్ కార్యాలయం కొరియా, జులై 30: 'శత్రువుకు ఒక్క అంగుళంగూడా జారి విడువద్దు. ప్రాణాలకు తెగించి పోరాడండి' అని లెఫ్టినెంట్ జనరల్ వాల్టన్ వాకర్ కొరియాలో పోరాటం సాగిస్తున్న అమెరికన్ సైన్యాలను హెచ్చరించారు.

లెఫ్టినెంట్ జనరల్ వాకర్ నేడు ఒకవిమానంలో యుద్ధరంగం అంతా పరిశీలిస్తూ, ఒకగ్రామంలో దిగి, "లొంగుబాటుఅంటూ లేదు. ఇప్పుడు మన చేతుల్లో వున్న నేలను శత్రువులకు వదలడం అంత కంటే పనికిరాదు ఇక్కడ డన్ కిర్క్‌లో జరిగినట్లు జరుగదు. బాటాన్‌లో అయినట్లూ అవదు" అని తన అష్టమసైన్యం తాలూకు ఉద్యోగుల ఉద్దేశించి మాట్లాడుతూ స్పష్టం చేశారు.

మెకార్థర్ కార్యాలయ ప్రకటన

జనరల్ మెకార్థర్ కార్యాలయ నేటి ప్రకటన ఈ విధంగా తెలియ జేస్తున్నది:

కొరియాలో అన్నియుద్ధ రంగాల్లోను సమితి సైన్యాలు ఉత్తర కొరియా సైన్యాల ఒత్తిడిని తీవ్రంగా వహిస్తున్నాయి. ఒక మూల తీవ్రమైన దాడులు జరుపుతూ, మరొకమూల తమ సైన్యాలను కమ్యూనిస్టులు కేంద్రీకరించుకుంటున్నారు ఇటి పరిస్థితులలో సేనా సమితి పదాతి దళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ వాల్ తన సైన్యాలకు యుద్ధం ఇప్పుడు అతి విషమమైన ఘట్టంలో పడిందని హెచ్చరించారు

తూర్పుతీరంలో సమితి బలాల పురోగమనం

కాని తూర్పుతీరంలో మాత్రం సమితి సైన్యాలు ఉత్సాహంతో కొంత ముందుకు జరగగల్గాయి. ఇప్పుడు ఈ ప్రాంతంలో సమితి సైన్యాలు యాంగ్ డాన్ మీద పడుతున్నాయి.

యుద్ధం విషమఘట్టంలో పడింది

లెఫ్టినెంట్ జనరల్ వాకర్ యుద్ధరంగాన్నంతా పర్యవేక్షించి ఇప్పుడే కార్యాలయానికి చేరుకున్నారు అచ్చట తన్నకలుసుకొన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ యుద్ధం ఇప్పుడు విషమఘట్టంలో పడిందని తెలియజేశారు అయినా అదనపు బలాల సహాయంవచ్చేదాకా తమసైన్యశత్రువును నిలువరించి పోరాడగలదని స్పష్టం చేశారు ఇకముందునుంచీ ప్రతిఅంగుళంకోసం యుద్ధం సాగుతుంది ప్రతిఅంగుళం మేరకు ఆక్రమించుకోడానికి కమ్యూనిస్టులుఎన్నోకష్టనష్టాలకు గురికావలసి వస్తుంది ఎట్లాగూ చివరకు విజయం మనకలభిస్తుంది అందులో కాస్తట్టి అనుమానమూలేదు అని ఆయన ఈ సందర్భంలో అన్నారు

శేష పేజీ చూడుడు

అమెరికన్ శ్రేణి విచ్ఛేదనకు విఫలయత్నం

జనరల్ మెకార్థర్ కార్యాలయం కొరియా, జులై 30 అమెరికా ప్రథమశ్రేణి దళాలను, కొన్ని పదాతి దళశ్రేణులను చీల్చాలని నిన్నటినుండి కమ్యూనిస్టుసైన్యాలు చేస్తున్న ప్రయత్నాలన్నీ పరాఘాతం చేయబడినట్లు నేడు జనరల్ మెకార్థర్ ప్రధాన కార్యాలయంనుంచి ఒక ప్రకటనవెలువడింది

ఇదే ప్రకటనలో పూసాన్‌మీదుగా నడిచివస్తున్న కమ్యూనిస్టుసైన్యాలు నేడు కొద్దిమాత్రంగా పురోగమించగల్గినట్లుగూడా వెల్లడి చేయబడింది

కొరియాలో అమెరికా సైన్యాల దారుణచర్యలు

రష్యాపత్రిక కథనం

అమెరికా సైన్యాలు దక్షిణ కొరియాలో కి యుద్ధకైదులను ఏర్పాటు చేశారనీ వాటిలో 88 వేలమంది కొరియనులను బంధించారనీ రష్యా కార్మిక పత్రిక ట్రుడ్ వ్రాసినదని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది

అమెరికా సైన్యాలు ఐక్యరాజ్యసమితి జండాకింద కొరియాలో చాలాదారుణచర్యలు జరుపుతున్నాయని కూడా ఈ పత్రిక వ్రాసినదట

పీట్ మిల్ సైనికులకు కమ్యూనిస్టుచైనా తర్ఫీదు

ఐదునెలల్లోగా కొరియాఘక్కిన ఇండోచైనాపై దురాక్రమణ సంభవమని ఫ్రెంచిఅధికారులఅనుమానం

సైగాన్, జులై 29: ఇండోచైనాకు పొరుగున ఉన్న యూనాన్ రాష్ట్రంలో 10 వేలమంది పీట్ మిల్ సైనికులకు కమ్యూనిస్టు చైనా సేనాధిపతి జనరల్ చెన్ కీ తర్ఫీదు నిస్తూ, ఇండోచైనాలో కొత్త దండయాత్రకు సన్నద్ధం చేస్తున్నారని, ఫ్రెంచివర్గాలద్వారా నేడు తెలియవచ్చింది. ఈసమాచారం, ఫ్రెంచి గూఢాచారుల ద్వారా లభించిందట. దక్షిణ కొరియాపై ఉత్తరకొరియా జరిపిన దురాక్రమణ తూదరిగానే, ఇండోచైనాలో, పీట్ మిల్‌లు, ఐదునెలల్లోగా దురాక్రమణ ప్రారంభించెదరని, ఫ్రెంచివర్గాలవారు ఊహిస్తున్నారు చైనా సరిహద్దుకు కొంచెం దక్షిణంగా పీట్ మిల్ ఆక్రమిత పర్వత ప్రాంతాలలో 10 వేలమంది గెరిల్లాల సంఘటనం మొట్టమొదటిసారిగా మే నెలలో కన్పించింది. ఈ గెరిల్లాలు సరిహద్దు వాడుకొన్న శిబిరాలలో శిక్షణపొందే నిమిత్తం వెళ్లారని, ఐదునెలల్లోగా వీరు శిక్షణపొందటం, సాయుధులై తిరిగిరావడం జరుగుతుందని, ఫ్రెంచివర్గాల వారు అనుకొంటున్నారు వర్షాకాలం ముగియగానే ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలనుండి పీట్ మిల్ సైన్యాలు పెద్దఎత్తున ముట్టడిప్రారంభించవచ్చు ఈ ముట్టడి, ఎర్రనదిడెల్టాప్రాంతంలో సంభవించవచ్చు ఇది ఇండోచైనాలో తెల్ల జరిపంటకు ప్రసిద్ధికెక్కినప్రాంతం ఇప్పటివరకూ సాగుతున్న గెరిల్లా యుద్ధం బదులు, పీట్ మిల్ పెద్దఎత్తున, యీడెల్టా ప్రాంతంలో దాడిప్రారంభించవచ్చు ఉత్తరంగాఉన్న పర్వతప్రాంతాలలో పీట్ మిల్‌లకు 40 వేల రెగ్యులర్ సైన్యము నుంచి ఆయుధబలగంతో సమాయత్తమై ఉన్నదట. దీనికితోడు 60 వేల ప్రజాసైన్యం త్వర త్వరగా సాయుధం చేయబడుతోంది ఈ సైన్యానికి పనికి ఆయుధాలు జాతీయచైనా సైనికులను నిరాయుధంచేసి, జారిపడ్డనుండి గ్రహించినట్లు.

ఈ డెల్టాప్రాంతంలో ఉన్నఫ్రెంచి సైన్యాలకు, కంటికే అమెరికన్ ఆయుధ్ బలాన్ని ముఖ్యంగా టాంకులను కంపడం అవసరమని, ఫ్రెంచివర్గాలవారు భావిస్తున్నారు ఇటీవలే, అమెరికన్ మిలిటరీశాఖ బారబర్గం యీ డెల్టాప్రాంతం సర్వటిం చింది.

కంటింజెన్సీ నిధిబిల్లు

చెన్నపట్నం, జులై 29 చెన్నరాజ్యానికి కంటింజెన్సీ నిధిని యేర్పాటుచేయుటకు బిల్లును మదరాసుప్రభుత్వం యీదినఅసెంబ్లీ గెజిటులో ప్రకటించెను

యూరప్‌లో ఏ అవాంతర మేర్పడినా ఎదుర్కొడానికి అమెరికన్ సేనల సంసిద్ధత: జనరల్ హాండీ ప్రకటన

హేడెల్బర్గ్, జులై 29 యూరప్‌లోని అమెరికన్ సైన్యాలకు సర్వసేనాని అయిన జనరల్ థామస్ హాండీ ఈవేళ ఇక్కడ మిలిటరీ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, యూరోపీయ రంగంలో ఏ అవాంతరంవచ్చినా ఎదుర్కొడానికి అమెరికన్ సైన్యాలు సమాయత్తమై ఉన్నవని అన్నాడు

గడచిన యుద్ధంలోవలెనే ఫిలిరం ఒక వేళ మొదలుసంగ్రహాస్పదంగా కనపడ్డాకూడను విజయం మనదే అవుతుందనటానికి సంశయం లేదు"

కొరియాలో యుద్ధం ప్రారంభమైన తరవాత జర్మనీలోని అమెరికన్ సైనికబలాలను ఏమైనా పెంచారా అని ప్రశ్నించగా థామస్ హాండీ దానికి సమాధానమివ్వ నిరాకరించాడు ఉత్తర కొరియన్ టాంకుల ధాటికి అమెరికన్ బజూకాలు తట్టుకోలేకపోతున్నవని వార్తలు వస్తున్నవి కదా, యూరోప్‌లో ఉంచిన అమెరికన్ టాంకుబలం కూడా అధికరిచేనా లేక అంతకన్న ఏమన్నా మెరుగా అని ప్రశ్నించగా "కొరియాలో మనం వేరేరకం టాంకులు వాడుతున్నాము ఉత్తర కొరియన్లు మధ్యరకం టాంకులు వాడుతున్నారు కాబట్టి ఈ వ్యత్యాసం వచ్చింది" అని ఆయన జవాబు

(శేష పేజీ చూడుడు)

కరాచీనుంచి తూర్పుబెంగాల్‌కు బస్తాలలో ఆయుధ సామగ్రి రవాణా

సీల్దా స్టేషనులో భారత పోలీసుల స్వాధీనం

కలకత్తా జులై 29 కరాచీనుండి తూర్పు పాకిస్తానుకు పంపబడిన అనేకబస్తాలలో ఆయుధ సామగ్రి నిండుగుండు సామగ్రియున్నట్లు సీల్దా రైల్వేపోలీసులు నేడు కనిపెట్టి ఈ బస్తాలలో వాల్గు తుపాకులు, రెండు గన్నులు చాలా మందుగుండుసామగ్రి ప్రేలుడు ద్రవ్యములు మున్నగునవి దొరికెను

కరాచీనుండి ధాకాకు రవాణాయగుచున్న దాదాపు 100 బస్తాలుపరీక్షలకై ఆపిరి పాకిస్థాన్-భారతదేశము గాలించుకొన్న యేర్పాట్ల జరుపరించి త్రోవలో తెరవకుండ ఈ బస్తాలను గమ్యస్థానమునకు పంపవలసి యుండెనని తెలియుచున్నది ఆయుధములు, గుండుగుండు రవాణాకు మాత్రము ఏ దేశము కుండా అని చెప్పుచున్నదో ఆ దేశముయొక్క అనుమతి యవసరము

నేటి పొయంకాలము వాల్గు గంటలకు సీల్దా ఆర్ ఎస్ ఎస్ ఆఫీసుగదలో నుంచబడిన ఈ బస్తాలనుండి పొగవచ్చుటను కొందరు ఉద్యోగీయులు చూచిరి స్టేషనులో డ్యూటీపైనున్న ఒక పోలీసు సార్జెంటు సత్వరముగా ఆ గదిలోనికిపోయి బస్తాలను క్రిందికిలాగ జాలంభించెను వాటిలో వాల్గు అదివరకే నిప్పంటుకొనియుండెను రైల్వే అగ్నిమాపకదళమువారు 30 నిమిషములలో నిప్పు చల్లార్చిరి వాల్గుబస్తాలు అదివరకే చాలవరకు కాలిపోయి యుండెను ఒకపార్సెలులో రెండు తుపాకులు, ఒక గ్రోత్తచెప్పుల జత, కొన్ని పైకిలు మడ్‌గార్డులు వుండెను చెడిపోయిన యితర పార్సెల్సును పోలీసులు పోదాచూడగా ఇంకా రెండు తుపాకులు, రెండు స్కాటిష్, అమెరికన్ ఆటామాటిక్ రైఫిల్సు (సుస్నీలు) చాలా మందుగుండుసామగ్రి, ప్రేలుడు వస్తువులు మున్నగునవి కనబడెను ఈ బస్తాలపై తూర్పు బెంగాలునందలి డాకా, చిట్టగాంగ్, రాజషాహీల యందలి ఆయుధ వర్తకుల చిరునామా లుండెను ఇతర బస్తాలు చెడకుండా నుండెను పరిశీలనకై వాటిని ఆపిరి

పశ్చిమ బెంగాలు పర్కిలు పోస్టుమాస్టరు జనరల్సు రైల్వే పోలీసు సూపరింటెండెంటు మున్నగు ఉన్నతాధికారులు ఆ స్థలమునకు వెళ్లి చెడిపోయిన బస్తాలను వాటిలో నున్న వస్తువులను తనిఖీచేసిరి

హైద్రాబాద్ పాఠశాలలో గోడ విరిగిపడి 3 గురు బాలుర మరణం

హైద్రాబాద్, జులై 29 వివేకవర్ధనీ ఉన్నత పాఠశాలలో ఒక గోడ హఠాత్తుగా విరిగి పడుటచే ముగ్గురు బాలుగు మరణించటం, 5 గురు గాయపడటం జరిగింది

ఇచేల పరిసిన అధికవర్షాలవల్ల పాఠశాలలో కొంతభాగానికి వర్షపునీరు తగిలిందనీ యీ బాలురు మంచినీరుత్రాగుటకని గోడ దగ్గరనున్న కుళాయివద్దకు వెళ్లినప్పుడు ఆ గోడవిరిగి పడిందనీ తెలుస్తున్నది

ఈ సమాచారం తెలియగానే పాఠశాల అధికారులు అక్కడకువెళ్లి గోడకిందపడిపోయిన బాలురను బయటకుతీసి ఆస్పత్రిలో చేర్చారు అక్కడ ముగ్గురు మరణించారు గాయపడిన 5 గురు చికిత్సపొందుతున్నారు.

షరాట్ గవర్నమెంటుల ఋణములు

1960 సం॥పు 3% ఋణములు

(1) మద్రాసు గవర్నమెంటు — రు 400 లక్షలు — ఇస్యూ ఖరీదు రు 99%

(2) బొంబాయి గవర్నమెంటు— రు 300 లక్షలు — ఇస్యూ ఖరీదు రు 99-8%

(3) మధ్యప్రదేశ్ గవర్నమెంటు— రు 100 లక్షలు — ఇస్యూ ఖరీదు రు 98-8%

ఒక్కొక ఋణమునకు 1950 జులై 31 నుండి వడ్డీ ఇవ్వబడును.

ఈ ఋణములు 81-7 50 సోమవారం ఒక్క రోజున మాత్రమే తెరవబడి, ఒక్కొక్క యిస్యూ మొత్తములకు పరిపోవునంత చందాలు చేరినవంటనే అవాడు యెప్పుడైనను ముగింపబడును

చందాలు చెక్కులుగా గాని నగదుగా గాని తీసుకొనబడును బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలో స్టాండర్డు టైము ఉ 10 గం ల నుండి అన్ని ఋణములకు దరఖాస్తులు తీసుకొనబడును

ఆయా ఋణము జారీచేయు ఆయా స్టేటులో నున్న ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలయందు యే ప్రత్యేక ఋణమున కైనను గూడ దరఖాస్తులు తీసుకొనబడును ఋణములలో యే ఒక దానికి గాని, అంతకు యెక్కువ వాటికి గాని కావలసిన మొత్తములకంటె హెచ్చుగా చందాలు చేరినయెడల, చందాదారులకు దామాషాగా అలాటుమెంటు చేయబడును.

సూచన—కావలసిన మొత్తములకంటె హెచ్చుగా చందాలుచేసిన సందర్భములలో, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలో దరఖాస్తులను దాఖలుచేయు దరఖాస్తుదారులకు, పూర్తిగాచందాలు చేరిన ఇతర ఋణములలో వేటికైనను, తక్కువ యిస్యూ ఖరీదుకు, తమ రొక్కం వాపసులను ట్రాన్సఫరు చేసుకొనుటకు స్వేచ్ఛ (ఫ్రీడమ్) యివ్వబడును అందుకుగాను వారు స్పెషల్ అప్లికేషన్ ఫారం పూర్తిచేసి, తమ ఋణముల దరఖాస్తులతోపాటు దాఖలుచేయవలెను. సదరు ఫారములు పైన తెలిపిన రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులనుండి దరఖాస్తు మీద పొందవచ్చును

నోటిఫికేషనులు, దరఖాస్తు ఫారములు కావలిస్తున్న, స్టేట్ గవర్నమెంటు (ల) కన్సల్టింగు లెలాపు ప్రభుత్వప్రకటనలు కావలిస్తున్న చందాలు తీసుకొను యే సమయంలోనైనను పొందవచ్చును.

ఇంటిలో పలను బయటను ఫోటోగ్రఫీకి

Gevaert

పాంక్రోమోసా 32°

రేడియో

ఆగస్టు 1 మంగళవారం

విజయవాడ

ఉ 7-0 తెలుగున వా 7-15 టి ఎస్ ఎస్ రామమోహినీబాయ్ 8-0 ఆంగ్లమున వా 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8-30 వి శ్రీనివాసన్

మ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1-0 చిత్రవాణి (రి) 1-30 ఆంగ్లమున వా. 1-40 హిందీలో వా 1-50 తెలుగున వా 2-0 సితార్ నిలయ విద్వాంసుడు 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా 5-30 వి శ్రీనివాసన్ 6-0 ఆంగ్లమున వా. 6-10 స్థానిక ప్రకటనలు. వాతావరణము 6 20 గీతిమంజరి (రి) 6-30 గ్రామీణుల కార్యక్రమం - జానపద సీమాట భక్తి గీతం. వ్యవసాయగోష్ఠి విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7-0 తెలుగున వా 7-15 గీతగోవిందం గోష్ఠిగానం. 7-30 తారాపథం (రి) 7-45 తరంగా బృందనిలయ విద్వాంసులు 8-0 కైకేయి నాటిక రచన విశ్వనాథ సత్యనారాయణ. 8-30 టి ఎస్ ఎస్. రామమోహినీబాయ్ 9-0 ఆంగమున వా 9-15 విశ్వ విద్యాలయాలకు ఆంగ్ల ప్రసంగం 9-30 చల్లపల్లి కృష్ణమూర్తి

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము 7-30 మధుర టి పేకు రామన్ 8 ఆంగ్లమున వా॥ 8-15 ఉదయం సంగీతం (రి) 8-30 (ఎ) వరె

మ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళమున) 1. (బి) వరె 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 సినిమాసంగీతం (రి) 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు తమిళమున 2-45 కిదంబం (రి) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా 5-30 టి పి. జయరామయ్యరు కయొలిన్ 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము (ఆంగ్లమున) 6-20 చిత్తూర్ వి. రామచంద్రన్ 7 గీతమంజరి (రి) 7-45 చిత్తూర్ సుబ్రహ్మణ్యపిళ్లై 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీపాఠము 9-30 (బి) వరె 10. వాద్య సంగీతం (రి)

మద్రాసు (బ)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 విజయలక్ష్మి (రి) 7-30 (ఎ) వరె 8-30 ఆర్ మహాలక్ష్మి

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, ప్రఖ్యాత విజ్ఞాన వేత్తలు. కెప్లర్ ప్రసంగం. కె. లక్ష్మి నారాయణ. హిందీపాఠము 1 మహిళామండలి 1-30 (ఎ)వరె. 1-40 సినిమాసంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2 పారంగి నిలయ విద్వాంసుడు. 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు, మీరెరుగుదురా, చేరుడు ప్రసంగం దాక్షిణాత్య జాగ్రఫీ కారకులు పురందరదాసు, ప్రసంగం. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు ప్రఖ్యాత పేపాకులు పీజర్ ప్రసంగం బృందగానం కె. హనుమంతరావు జీవితాధారములు. విస్తృతులు ప్రసంగం యస్ జాలయ్య

సా॥ 5-30 (ఎ) వరె. 6-20 పాయంసంగీతం (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం నానోటా సీమాట భక్తిగీతం, వ్యవసాయగోష్ఠి విశేషాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గీతగోవిందము. గోష్ఠిగానము 7-30 పట్టణవాసి అరసరములు పాలు, పెరుగువైరా ప్రసంగం ఎం రామకృష్ణ 7-45 (ఎ) వరె, 9-45 తమిళనాటిక 9-30 ఎస్. పట్టాభిరామన్ 10 (ఎ) వరె.

హైద్రాబాదు

ఉ 7 తెలుగున వార్తలు 7-15 ఎస్ రాజకుమారి పద్మ 7-40 హిందీ పాఠము 8 ఆంగ్లమున వార్తలు. 8-15 వయొలిన్ నిలయ విద్వాంసుడు 8-30 భయూల్ పైరన్ వారాయణరావు శైలకార్. 8-50 గీత్ రాజమణి 9-15 ద్రాక్షపుజల్ జకారాలీ.

మ 12-30 ఆనందలహరి 1 జకేసులా మూలిఖాన్ (రి) 1-10 వాద్యగోష్ఠి (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 పద్మావతి (రి) 1-50 తెలుగున వార్తలు.

సా. 5 బాలవిహారం. ప్రపంచములో కల్లా మంచివస్తువు కథ పాటలు. బాలగోష్ఠి 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 భయూల్ పూర్వీ వారాయణరావు శైలకార్ 6-35 గీత్ భజన్. రాజమణి 6-45 గ్రామసీమ ఎస్ రాజకుమారి పద్మ 7 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ. 8-15 ప్రాచీన రాజ్యాల వైభవము, కృష్ణదేవరాయని ఆస్థానము. ప్రసంగం సురవరప్రతాప రెడ్డి. 8-30 ఉస్తాద్ హిందీలో స్కెచ్ 8-40 ద్రాక్షజ కిరాలీ. 8-50 గీత్ రాజమణి. 9 ఆంగమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 ఇంస్ట్రుమెంటల్ వాటిక రచన మునిరాణేశ్వరం బసింహారావు 10. భయూల్ బసంత్, వారాయణరావు శైలకార్ 10-15 ద్రాక్షజ జకారాలీ.

తిమ్మవచర్ల

స్థానిక భావసార్ తుత్తియుల కిరోసోమన్నరావు అధ్యక్షతన సమావేశమైనారు సంగీతయుల విద్యాభివృద్ధిని గురించి సాంఘిక ఆచారములను గురించి వి యస్. రమణరావు, డాక్టరు తిరుపతిరావు, యల్ నాగేంద్రరావు, కె. మహాదేవరావు గార్లు ఉపన్యసించారు.

బెల్జియంలో సంక్షోభాన్ని అణచివేయడానికి జర్మన్ సేనల ఆగమనం

బ్రస్సెల్స్, జూలై 29 దేశంలో చెలరేగుతున్న సమ్మెలను సంక్షోభాలను అణచివేయటానికి బెల్జియమ్ ప్రభుత్వం ఈ వేళ జర్మనీనుంచి అక్రమణ సైన్యాలను పిలిపించింది

ఒకవంక దేశంలోని మూలమూలలకూ సమ్మెలు వ్యాపిస్తూ ఉండగా, రెండవవంక వాలోనియాలోని ఫ్లెంచి భాషాప్రాంతాలు రాజ్యాలోంచి విడిపోతామని బెదిరింప నారంభించినై పరిస్థితులు ఇట్లా అంతకంతకు ప్రమాదమవుతూ ఉన్నందున కాంతి పరంపరక్షణార్థం మిలిటరీని ప్రయోగించడానికి వీలుగా 23 ఏళ్లక్రితం చేసిన ఒక పాత శాసనాన్ని తక్షణమే అమలు జరపడానికి ప్రభుత్వం నిశ్చయించింది

జర్మనీనుంచి పిలిపించిన రెండు పటాలాలు లాలీలమీదను మోటారు సైకిళ్ళమీదను రీజ్‌కు అప్పుడే చేరుకుంటున్నది. కీలక పరిశ్రమలను ప్రజోపయోగ సంస్థలను స్వాధీనం చేసుకొని సాధ్యమైనంతవరకు వాటిని మిలిటరీయే నిర్వహిస్తుంది

బ్రస్సెల్స్‌లో బూర్స్‌సర్దు (సౌత్ ఎక్స్ఛేంజి) రీజ్‌లో ఓకరిల్ వంతెనవద్ద నేటి రాత్రి లియోపాల్డు తిరుగుబాటు ప్రదర్శన కారులకూ రక్షకభటులకూ దేశంలో మునుపెక్కడా కని విని ఎరుగనంత తీవ్రమైన సంఘర్షణలు జరిగినై బ్రస్సెల్స్‌లో 5000 మంది సంక్షోభకారులు స్టాక్ ఎక్స్ఛేంజి వద్ద సమిమకూడి అల్లర్లు చేయటం ప్రారంభించి పరికి రక్షక భటులు వారిపై ఒక కొత్తరకం అయుధాన్ని — దెబ్బలేమీ తగలకుండా భయపడంగా పేలినప్పుడు మాత్రం చేసే ఒక రకం గ్రనేడ్‌ను — ప్రయోగించి చెల్లాచెదురు చేయటానికి ప్రయత్నించారు వాళ్ళలో ఓకరిల్ వంతెనవద్ద జనం తిరగబడి పోలీసులను వంతెన మీదనుంచి బలవక్కు తరిమి వేశారు.

కాలోనియాలో సమ్మెలు సరసరా పక్క 8 వ పేజీ చూడుడు

'భారతీయులు ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి'

ఆహారక్షామ పరిష్కారానికి మార్గం: శొంఠి రామమూర్తిగారి హితవు

కోయంబత్తూర్ జూలై 29 మద్రాసు ప్రభుత్వపు ఫ్రాంతీయాహార సలహాదారు శొంఠి వెంకటరామమూర్తిగారు ఈ వేళ ఇక్కడ ప్రసంగిస్తూ భారతీయులు తమ ఆహారపు అలవాట్లు మార్చుకొని గుంపులు, వేరుసెనగలు ఆహారంగా స్వీకరిస్తే దేశంలోఉన్న ఆహారపు కొరత తగ్గించడానికి వీలవుతుందనీ 12 బోస్సుల కేసును నిలబెట్టడానికి వీలవుతుందనీ చెప్పారు

వ్యవసాయ కళాశాలా సమావేశంలో ప్రసంగిస్తూ ఎస్ వి రామమూర్తి గారింకా ఇల్లాగ అన్నారు "దుంపలు వేరుసెనగలు కలిపితే బియ్యంకంటె మూడురెట్లు ఎక్కువ పుష్టికరమైన ఆహారం కాగలదని పరిశోధనల వల్ల తేలింది దుంపలపొడిని గోధుమపిండితో కలపవచ్చును, దుంపల పొడితో సగంబియ్యం తియారుచేసి బియ్యంతో కలిపి వండవచ్చును. దీనివల్ల వీటి గుణంగాని రుచిగాని సంతృప్తిమాత్రము తగ్గిపోదు దుంపలు, పప్పుధాన్యాలకు, కాయగూరలకు మధ్య రకానికి చెందుతాయి.

ఇండియా కొన్ని వేల ఎండ్లకిందట పప్పుధాన్యాలను ఆహారపదార్థాలుగా గుర్తించింది అయితే ఇప్పటికీ ఆ ఆహారపదార్థాలే ఉపయోగిస్తూ కూర్చోవలసిన అవసరంలేదు మనమలు వెరిగినకొద్దీ తమ ఆహారపు అలవాట్లుకూడా మార్చుకుంటూ ఉండాలి శాస్త్రజ్ఞానం ఉపయోగిస్తే అరణ్యవాసిగా ఉన్నప్పుడు మానవునికి ఉపయోగించిన దుంపలు ఇప్పుడు బాగా ఉపయోగపడగలవు

భారతి విభాగంవల్ల సేకరిత జనాభా పెరగడం వల్లకూడా ఇప్పుడు ఆహారపు అలవాట్లను మార్చుకోవలసిన అవసరం కలిగింది

ఏదో ఒక నిర్ణయానికివచ్చి కార్యసాధనలోకి దిగితే తప్పక ఆహార స్వయం సమృద్ధిత్వం ఏర్పడుతుంది దేశంలో ఆహార ధాన్యాలు పండుటలుపంతే స్థలాలు చాలా తక్కువగా ఉన్నవి దీనికోసం వ్యవసాయశాఖ మంచి నిత్తిత్తాలను తియారు చెయ్యడానికి ప్రయత్నిస్తున్నది. అయితే ఆహార ధాన్యాలకు తగిన ఎరువులు సంపాదించడంలో ఇంకా గట్టి ప్రయత్నాలు జరగడంలేదు ఇప్పుడు అమ్మోనియం సల్ఫేట్‌ను, సూపర్ ఫాస్ఫేటులతో కలిపి ఒకకొత్త ఎరువు తియారు చెయ్యాలి దీనివల్ల ధాన్యపు పంటను ఎకరానికి 38 బస్తాలదాకా అభివృద్ధి పొందిరచవచ్చును

అందుచేత నే ఇండియా ప్రభుత్వం ఈ మధ్యన వీటి పరిశీలనా ఉన్న జిల్లాలలో రసాయనిక ఎరువులు కావాలని సలహా ఇచ్చింది మైసూరు తిరువాన్కూరు సంస్థానాలు రెండూ ఈ రసాయనిక ఎరువులు వాడడం ప్రారంభించాయి దీనివల్ల పంట బాగా అభివృద్ధికాగలదని ఊహింపబడుతున్నది. విశాఖపట్నం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలోను మలబారులోని పేజాడ్‌లోను, ఒరిస్సా పరిపాలనలోను విస్తారంగా బంజరు భూమి ఉన్నది మద్రాసు ప్రభుత్వం ఈ భూమిని పంటలనే పాసుచేయించాలి అల్లాగే గోదావరి కృష్ణానదులకు కొత్తగా ఆనకట్టలు కట్టేశారు. వీటివల్ల దక్షిణ భారతంలో ఆహారోత్పత్తి అధికంకాగలదు ఉత్తర భారతంలో బాగా గోధుమపంట పండించి పరిశ్రమంతనే దక్షిణాదివారికి గోధుమలు ఎగుమతి చెయ్యడం అంతిగా లాభసాటి వ్యవహారంకాదు

ఉత్పత్తి పెరుగుదల

ఒక ఎకరం భూమిలో ఆహారధాన్యపు ఉత్పత్తిని పెంచడమే మనకిప్పుడు ప్రధాన సమస్య. ఎరువులు ఉపయోగించడం వల్ల ఈ సమస్యను ఒకవిధంగా పరిష్కరించవచ్చును దీనికోసం దక్షిణభారతంలో పరిసండించే గ్రామాలను కొన్నిటిని ప్రత్యేకించి వాటి పంటలను బట్టి మళ్లీ వేర్వేరుగా వర్గీకరించాలి ఈ భూములను అనుభవం ఉన్న వ్యవసాయదారులకు అప్పజెప్పాలి వీరు పంటల అభివృద్ధికి తగిన మార్గాలు సూచించాలి కొలనులు తవ్వడంవల్లగాని, ఎరువులవల్లగాని పంటలు బాగా అభివృద్ధి చెయ్యవచ్చును వ్యవసాయదారులకు సహాయం చెయ్యడానికి ప్రభుత్వం ఉద్యోగుల సంఘాన్ని ఒకదాన్ని ఏర్పాటు చెయ్యాలి ఈ సంఘంలో ఇంజనీయరులు, వ్యవసాయశాఖాధ్యాయులూ ఉండి వ్యవసాయదారులకు తగిన సలహా లివ్వాలి దీనివల్ల తప్పక భూమిపంటను బాగా పెంచవచ్చును ఇది కొన్ని గ్రామాలలోనైనా సఫలమైతే మన ప్రయత్నాలన్నీ సఫలం అవుతాయి ఈ సందర్భంలో వ్యవసాయదారులు కొత్త దారులు తొక్కడం చాలా కష్టం అందుచేత శాస్త్రజ్ఞులు, పరిశోధకులు కొత్త దారులు తొక్కి దేశాన్ని అభ్యుదయ మార్గంలో నడిపించాలి"

మంగళగిరి ప్రాంతానికి వరద దెబ్బ

పొలాలు, గ్రామాలు జలమయం

మంగళగిరి, జూలై 29 కృష్ణా వరదలు వల్ల యీ ప్రాంతమునగల రాయపూడి, మందడం వగయిరా గ్రామాదులచుట్టుపట్ల పొలములు అన్నీ నీటిలో మునిగిపోయినవి నేరుకపేడ, మొక్కజొన్న - జొన్న, పెట్ట వరిపైర్లు అన్నీ మునిగిపోయినవి చాలా గ్రామాదులకు రాకపోకలు బంద్ అయినవి గ్రామాదులకు వెళ్లవలసినవారు పడవలమీద వెళ్లుచున్నారు చాలా నష్టము సంభవించినదని ఆందోళన చెందుచున్నారు. వరదనీరుదాదాపు మంగళగిరి రైల్వేస్టేషను సమీపమువరకు వచ్చినది ఎటుజూచిన సముద్రమువలె నీరు కనబడుచున్నది వరద యింకా వచ్చుచున్నదని ప్రజలాందోళన చెందుచున్నారు (స్వ వి)

ఆస్ట్రేలియా వాతావరణ స్థితుల మార్పు

సిడ్నీ, జూలై 29 ఆస్ట్రేలియా లో వాతావరణ పరిస్థితులు మారుమారులు చాలా భిన్నంగా మారిపోతున్న కారణంగా ప్రజలు ఆటం బాంబుల తిట్టపెంతో ప్రారంభించి సూర్యునిలోవున్న మచ్చల వగ్గర ఆపుతున్నారు.

ఈపరిస్థితులు ఎట్లా మారాయో శాస్త్రజ్ఞులు చెప్పలేకపోతున్నారు ఇంతలో ఎండలు ఇంతలో సంధ్రోణం గా వర్షాలు, రైతులు నీటితో చాలా బాధపడుతున్నారు. ఎడారుల్లో నీరు వరదలుగా ప్రవహిస్తున్నది. పంటలు బాగా దెబ్బతిన్నాయి.

దక్షిణ కొరియాకు భారతప్రభుత్వ అంబులెన్సుదళ సహాయం

న్యూఢిల్లీ, జూలై 28 కొరియాలోని ఐక్యరాజ్యసమితి సైన్యాలకు సహాయంగా భారతప్రభుత్వం ఒక మిలిటరీ అంబులెన్సు దళాన్ని (తుతగాత్రులను యుద్ధరంగంనుంచి మోసుకొనివచ్చే వారొక దళం) ఒక శస్త్ర చికిత్సా దళాన్ని పంపటానికి నిశ్చయించిందని భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వేలీకి ఈ వేళ తంతి ద్వారా తెలియజేశాడు

ఐక్యరాజ్యసమితి సైన్యాలకు చేత సైనంతవరకూ సహాయం చెయ్యాలని భారతప్రభుత్వం కోరుతున్నదనీ, జూలై 14 వ తేదీన లీ పంపిన విజ్ఞప్తిని ఈదృష్టితోనే పరిశీలించామనీ పండిట్ నెహ్రూ ఆ సందేశంలో తెలియజేశాడు. భారత దేశానికి కల సైన్యాలు కేవలం అంతరంగిక రక్షణకుమాత్రమే చాలినవనీ, అంగుచేత కొరియాకు తాము భూ సైన్యాలను పంపలేమనీ, భారతప్రధాని లోగడ వెల్లడించిన విషయాన్నే మళ్లీ ఇందులో వివేదీకరించారు

యుద్ధంలో విషమ ఘట్టం అమెరికన్ సేనాని హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

దక్షిణరంగంలో కమ్యూనిస్టులు టాంకుల బలం సహాయంగా పూసాన్‌మీదకు వస్తున్నారు వీరిమీద సమితి నౌకాబలంతీవ్రమైన కాల్పులు సాగించింది ఈ కాల్పులు చాలా జయప్రదంగా కొనసాగినట్లు మెకార్థర్ కార్యాలయం ప్రకటన పేర్కొంటున్నది హోచాంగ్ ప్రాంతంలో కాలుపుల ఘటితం మరీ స్పష్టంగా కనిపిస్తున్నది. తీప్రాంతంలో ఈ కాల్పులమూలంగా ఉత్తరకొరియన్ల కాలాకు ట్రక్కులు ఒక 45 దాకా నాశనమై పోయినాయి ఇవి పెట్రోలు, మందుగుండు సామానులయుద్ధరంగానికి చేరవస్తున్నవిగా భావించబడుతున్నది

ఈ నౌకాబలం కమ్యూనిస్టు సైన్యాలతో నిండివున్న రెండు భవనాలను గూడా కూర్చింది ఆ సైన్యాలు కేంద్రీకరింప బడివున్న 12 గ్రామాలను నాశనం చేసినవని కమ్యూనిస్టుల బలాలు ఛిన్నాభిన్నంగా తీవ్రంగా పురోగమిస్తూ పాంగ్వాకు అవతిమారంలో వున్న ఒక రోడ్డు చేరుకోగల్గిన కారణంగా నౌకాబలం ఈ చర్యలకు అవకాశం దిగవలసివచ్చింది ఈ పాంగ్వా, ఛిన్‌జూకు 10 మైళ్ళదూరంలో పూసాన్‌కు పశ్చిమంగా 75 మైళ్ళదూరంలోవుంది

హోచాంగ్ కమ్యూనిస్టులవశం

హోచాంగ్ నగరం కమ్యూనిస్టుల వసమైనట్లు నేడు వెలువడిన మెకార్థర్ కార్యాలయ ప్రకటన అంగీకరిస్తూ, ఇక్కడనుంచి ఒక కమ్యూనిస్టుసైన్యం దక్షిణంగా క్రిందకు మరలిందని, అట్టుటకు పదిమైళ్ళదూరంలో వున్న వాంగ్ వదినిచేరడమే ఈ సైన్యం ఉద్దేశమైనట్లు కనిపిస్తున్నదని వల్లడి చేస్తున్నవి వాంగ్ నది వాక్టాంగ్ నదికి ఉపనది వాక్టాంగ్ నది పూసాన్ సమీపంలో సముద్రంలో కలుస్తుంది

సమితి బలాల ప్రయత్నాలు

ఇప్పుడు పాంగ్వా మీదకు, వాంగ్ నది మీదకు పురోగమిస్తున్న కమ్యూనిస్టు పురోగమనాన్ని సమితి బలాలు అరికట్ట గల్గినాయి కాని ఈ రెండు ముఖాలలోను కమ్యూనిస్టుల ఉధృతి తీవ్రతరం అవుతుందని భావించబడుతున్నది

మధ్యరింగంలో కొత్తకమ్యూనిస్టు బలాలు

అంతిస్తిరంగా వున్న మధ్యరంగంలో కమ్యూనిస్టులు ఛిన్నాభిన్నపడ్డ కొత్త బలాలను సమీకరిస్తున్నట్లు మెకార్థర్ ప్రకటన వెల్లడిచేస్తున్నది. ఇది కుంచాన్‌కు 35 మైళ్లమారంలో ఉన్నది ఇప్పుడు యీ బలాలను ఇద్దుట కేంద్రీకరించటంలో టేజాన్-టేగూరోడ్డును కాపాడుతున్న అమెరికన్ బలాలను వెనకట్టునకాకాలన్న భావం వ్యక్తమవుతున్నదని గూడా ఈ ప్రకటన స్పష్టంచేస్తున్నది గడిచినరాత్రి కమ్యూనిస్టులు ఈ సైన్యాల ముఖాముఖిగానే కాకపార్శ్వాల్లోగూడా తాకాయి అందువల్ల యిది కొంచెము వెనక్కుమళ్ళవలసి వచ్చింది ఈ ప్రాంతంలో, యీ రంగం తూర్పు ప్రాంతంలో కమ్యూనిస్టుల శక్తిమ్లులు అమెరికన్‌లమీద అగ్నివర్షాన్ని కురిపించాయి.

ప్యోంగ్యాంగ్‌పై విమానదాడులు

దక్షిణకొరియాలో వాతావరణస్థితి అంతగా బాగుండక పోవటంవల్ల విమానాశ్రయం అంతగా పనిచేసేందుకు వీలులేక పోయింది. అయినా, అమెరికన్ సూపర్ కోర్టులు, ఆస్ట్రేలియన్ ముస్టాంగులు, ప్యోంగ్ యాంగ్ మీద, అభ్యటపున్న రైలుదారులమీద బాంబులు విసరివచ్చాయి ఉత్తరకొరియా యాక్ విమానాలు యీ విమానాలను ఎదుర్కొన్నాయి గాని, వీటికిఎట్టినష్టము కల్గలేదు

కేంద్రరంగంలో తీవ్రపోరాటం

జాతీకి సంకుచితం అవుతున్న రక్షణ శ్రేణులను సంరక్షించుకోవడంలో నిమగ్నమై ఉన్న అమెరికన్ ప్రసిద్ధ అశ్వదళ సైన్యాలు కేంద్రరంగం లో ఉన్నతంగా పాసుతున్న కమ్యూనిస్టుల దాడులను కృతనిశ్చయ బుద్ధితో అడ్డుకుంటున్నాయి. కాని ఇవ్వాళ్ళ తొలిగ వచ్చిన వార్తలనుబట్టి చూస్తే కుంచాన్ ముఖంగా నడుస్తున్న కమ్యూనిస్టు గెరిల్లాలు, సైన్యాలు వీరిని చుట్టబంధంలో బిగించగలవేమోనన్న భయం ఒక పరిప్రాప్తమైంది.

కుంచాన్‌మీదకు కమ్యూనిస్టుల పురోగమనం

కుంచాన్‌మీదకు కమ్యూనిస్టులు అన్నిముఖాలుగా ముంచుకువస్తున్నారు వారి సైన్యాలు కోచాంగ్ - కండ్రోడ్డుమీదుగా 7 టాంకులతోను, భారీ శతఘ్నులతోను కుంచాన్ ముఖంగా వస్తున్నాయి కొన్ని సైన్యాలు పట్టణానికి 3 మైళ్ళ దూరంలోకి చేరుకున్నటు గూడా వార్తలు వస్తున్నాయి. ఇది పేపూకు 82 మైళ్ళ దూరంలోవుంది

జనరల్ వాకర్ ఉద్బోధ

కమ్యూనిస్టుల ఉధృతి తట్టుకోలేక, అమెరికన్ ప్రసిద్ధ అశ్వికబలం హ్వాన్ గాన్ కు ఉత్తరంగావున్న కొండలనువదిలి మరికొంత తూర్పుగా రక్షణ శ్రేణులను ఏర్పాటు చేసుకుంటున్నాయి నిన్నటిరోజున లెఫ్టినెంట్ జనరల్ వాకర్ అమెరికన్ బలాలు తిరోగమించే పనేకాకేంలేదని హెచ్చరించాడు కొరియా డకోర్కొడు కాదు కాటాస్ అంతకంటేకాదు లొంగుబాటు అంటూలేదు ఇంకా వెనక్కు మళ్లేందుకు చోటుగూడా లేదు అని ఆయన తన సైన్యాలను ఉద్బోధిస్తూ అన్నారు. కాని అమెరికన్ బలాలను మించినబలంతో కమ్యూనిస్టులు కదలివస్తున్నంత వరకు ఇటువంటి ఉపసంహారాలు తప్పవని మెకార్థర్ కార్యాలయాధ్యక్షులు పేర్కొంటున్నారు యుద్ధంలో పాల్గొంటున్న ప్రతిఒక్క అమెరికన్ సైనికునికి అవతల బలంగల సైనికులు చొప్పున కమ్యూనిస్టులు నియోగిస్తున్నారు మన బలంకన్నా సంఖ్యలో వారిబలం ఎక్కువగావుంది అట్టి సందర్భంలో ఉపసంహారం అంటూ జరగడంలో ఆశ్చర్యం ఏమీలేదు అని ఈ ఉద్యోగులు వున్న కష్టాలను వివరిస్తున్నారు

కుంచాన్ పతనమైతే

ఈ రంగం ప్రస్తుతం సైన్యశ్రేణి దక్షిణఛిన్ జూ దగ్గర ప్రారంభమై కోచాంగ్, కుంచాన్, హోచాంగ్‌లకు ఉత్తరంగా విస్తరించి, అన్‌డాంగ్, యాంగ్ డాన్‌లకు తూర్పుగా తూర్పుతీరంవరకూ విస్తరించివుంది ఈ రంగం అంతటిలో కమ్యూనిస్టుల ఉధృతి మీ అమెరికన్‌లు, దక్షిణకొరియన్‌లు తీవ్రంగా ఎదుర్కొని పోరాటం సాగిస్తున్నారు అయినా కమ్యూనిస్టులు నెమ్మదినెమ్మదిగా ముందుకుపరిగిరాల్లుతున్నారు తారాపడంకూడా పెద్దఎత్తు దాడులు సాగించికాదు తమకంటే సంఖ్యాబలంలో తక్కువగావున్న అమెరికన్ల రక్షణ శ్రేణులను దూరుకొని వీరు ముందుకు చొచ్చుకురావడం జరుగుతున్నది ఇట్టి సందర్భంలో కుంచా గనుక కమ్యూనిస్టుల చేతుల్లో పడిపోయినట్లయితే, కాంచాంగ్ నుండి తూర్పుగా విస్తరించివున్న అమెరికన్ రక్షణశ్రేణికి దెబ్బతిలగుతుంది అప్పుడు జనరల్ వాకర్ తన రక్షణశ్రేణిబంధాన్ని రక్షించుకోడానికి సైన్యాన్ని వెనక్కు ఉపసంహరించవన్నా ఉపసంహరించవలసి వుంటుంది లేదా పూసాన్‌చుట్టూతన సైన్యాన్నంతా మోహరించవన్నా మోహరించవలసి వుంటుంది.

క్వాంగాన్ ప్రాంతం

క్వాంగాన్ ప్రాంతంలో పోరాడుతున్న అమెరికన్ 25 వ పటాలం తాలూకు రెండు కంపెనీల పార్శ్వాలను కమ్యూనిస్టుసైన్యాలు భంగపరచడానికి యత్నించాయి గాని, లాభంలేకపోయింది కొద్దిమాత్రపు సేలను కమ్యూనిస్టులకు జారవిడిచి, ఈ కంపెనీలు తమ పార్శ్వాలను రక్షించుకొన్నాయి.

విమానదాడులు

పళ్ళచుళకోస్తాలోవాలు గాతూర్పుముఖంగా పూసాన్‌మీదకు రెండు ముఖాలు పడిచివస్తున్నట్లు అనుమానించబడిన కమ్యూనిస్టుసైన్యాలమీద అమెరికన్‌విమానాలు దాడులుజరిగించినట్లు మెకార్థర్ కార్యాలయంప్రకటించింది ఈ సైన్యాలు ఇంతవరకు హోచాంగ్‌వరకు 6 మైళ్ళు ఇది హాడాంగ్‌కు 10 మైళ్ళ దూరంలో వుంది

తూర్పురంగంలో అమెరికన్‌ల ఉధృతం

కోచాంగ్ నుంచి ఉత్తరంగా కదులుతూవున్న కమ్యూనిస్టుసైన్యాలు కుంచాన్‌మీద దృష్టితో ముందుకు సాగినస్తున్నట్లు ఈ ప్రకటన పేర్కొంటున్నది తూర్పురంగంలో యాంగ్ డాన్ పరిసరాల్లోజరుగుతున్న పోరాటంలో అమెరికన్ బలాలకు, దక్షిణకొరియా బలాలకు కొద్దిపాటి విజయం లభించింది. కాని యాంగ్ డాన్ నగరం ఇంకా కమ్యూనిస్టుల చేతుల్లోనే వుంది. కనివారంనాడు

వాతావరణ స్థితిఅంతా బాగాలే సమితి తిలుకు విమానాలు ఈ సైన్యాలమీద, టాంకులమీద బాంబులవర్షం కురిపించాయి ఫలితంగా హడాంగ్ నుంచి చివున్న 15 మైళ్లలోను మంటలుతీ కనుపించడంలేదు ఇవ్వాళ్ల అవి జాలు పారపాటున ఒక బ్రిటిష్ కాల్పుసాగించి దాన్ని కూడా విమానసారథికి ఎట్టి అపాయం తరువాత అతన్ని రక్షించారు

కమ్యూనిస్టులకు అపార నష్టం

ఇంతవరకు కొరియాలో విదువలాలు యుద్ధం సాగుతున్నది ఇందులో ఇప్పటి కమ్యూనిస్టు సైన్యంలో ఎట్లా లేదన్నా పోయినవారు గాని, గాయపడిన వారు గాని మొత్తం 35 కేలమంది వుంటారని అమెరికన్ సైనికోద్యోగి నేడు వెల్లడించారు

యుద్ధరంగస్థితి

సంక్షిప్తంగా కొరియాలో యుద్ధం నేడు ఈ విధంగావుంది పశ్చిమ రంగం ఉత్తరంగాను, తూర్పుముఖంగాను, అనే పట్టణంమీదుగ వస్తున్న కమ్యూనిస్టుల సైన్యాలు పాంగ్యోరీ అన్న ప్రదేశానికి చేరుకున్నాయి ఇది చిన్నూకు పశ్చిమాన పదిమైళ్ళ దూరంలోవుంది చిన్నూకు రైల్వేకేంద్రం. రోడ్లు కూడా అక్కడ పశ్చిమంగా 60 మైళ్ళదూరంలోవుంది రంగం పోతూవున్న మరో కమ్యూనిస్టు రోడ్లమీదవేసిన అవరోధాలవల్ల కొంచెం పశ్చిమంగా పదిమైళ్ళదూరంలో యింది ఇక్కడకు చేరుతున్న అవరోధాలు కోచాంగ్ కమ్యూనిస్టుల పశ్చిమాన్ని చేరుకున్నాయి ఇది చిన్నూకు పశ్చిమాన పదిమైళ్ళ దూరంలోవుంది చిన్నూ

విదేశాల రక్షణ వ్యయం

రష్యా జాతీయ ఆదాయంలో పదో వంతు

లండన్, జూలై 28 ఆయుధాలకు అయ్యే ఖర్చునగూర్చి ఇండియా పాకిస్తాన్‌లకు చెప్పవలసిందేమీ లేదు కాశ్మీర్ విషయంలో ఈ రెండు రాజ్యాలమధ్య తగాదా అంటూ ఏర్పడిన దగ్గరనుంచి, వారి బడ్జెట్టులను గమనిస్తూ వస్తే, ఆ ఖర్చు ఏవిధంగా వున్నదీ తెలిసిపోతుంది పశ్చిమరాజ్యాలు రక్షణకోసం ఏకాలంలో ఖర్చు పెడుతున్నాయో మనకు, ఈ రెండురాజ్యాలు రక్షణక్రింద పెడుతున్న ఖర్చు ఎక్కువో తేలుతుంది.

ఇప్పుడు కొరియాతో ఏర్పడిన పరిస్థితుల వల్ల ఈ పశ్చిమరాజ్యాలు తమ తమ రక్షణ వ్యయాలను ఎక్కువ చేసుకోవలసిన అవసరాన్నిగూర్చి ఆలోచించవలసి వుంది ఆలోచించడమేకాదు, ట్రూమన్ మాటల్లో చెప్పాలంటే అట్లా గేయవలసివుంది.

పశ్చిమరాజ్యాలలో ఇంకా కొన్ని రాజ్యాలు నిత్య యుద్ధం వల్ల ఏర్పడిన అస్తవ్యస్త పరిస్థితుల్లోంచి సరిగ్గా బయటపడలేదు. పన్నులభారం ఈ రాజ్యాల్లో జాస్తీగావుంది ఇప్పుడు ఆభారం మరీ ఎక్కువ అయ్యేటట్లు కనిపిస్తున్నది

ఇంగ్లండులో రక్షణక్రింద కొన్నాళ్ళే ధనవ్యయం అవుతున్నది కాని ఈ విషయము బ్రిటనులో ఇంకా అందరికీ బాగా తెలియదు ఒకొక్కప్పుడు ఈ రక్షణవ్యయం కాకాల్లో పోల్చిచూస్తే, అమెరికా రక్షణవ్యయంకన్న కూడా యెక్కువగా వున్నట్లు కన్పిస్తుంది 1949-50 లో బ్రిటనులో రక్షణవ్యయం 1939 రోజులనాటి వ్యయాన్ని తలపిస్తూవుంది

రష్యా రక్షణవ్యయంతో పశ్చిమరాజ్యాల రక్షణ వ్యయాలను సరిపోల్చి చూడటంకష్టం ఎందుచేతనంటే, రష్యావారు ఈవిషయాన్ని గూర్చి బయటపెట్టే లెక్కలకు అర్థంఏమిటో తెలుసుకోవడం అంత తేలికగా కనిపించదు అయినా అంతర్జాతీయద్రవ్యపరిష్కారపు న్యాయంవారికి అందిన లెక్కలనుబట్టి చూస్తే రష్యా రక్షణక్రింద 79 వేల మిలియన్‌ల రూబుళ్లు ఖర్చు పెడుతున్నట్లు తెలుస్తుంది ఇది మొత్తం రష్యా ఆదాయంలో పదో, పన్నెండు వరపెంటు. —గ్లోబ్

కీలకపదార్థాల నిలవకు అమెరికా సన్నాహాలు

ధనానికై ట్రూమన విజ్ఞప్తి

వాషింగ్టన్, జూలై 28 కీలకపదార్థాలను నిలవ చేసేనిమిత్తం 60 కోట్లడాలర్లను, రిజర్వులో ఉన్న వాణిజ్యసాకలమరమ్మతులకు 180 లక్షల డాలర్లనుమంజూరుచేయవలసినదని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు కాంగ్రెసును కోరాడు

క్రొత్త బడ్జెట్‌లో ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రతిపాదించిన కీలక పదార్థ నిలకరణ సంస్థకు ప్రత్యేకించిన 50 కోట్ల డాలర్లూకాక, అదనంగా ఈ 60 కోట్లు కోరబడినవి

అమెరికా రక్షణశాఖ 88 రిజర్వు శాఖలను సమ్మేళన పరచమని కోరినందువల్ల గానీ కోసం భవం కోరబడినది,

విదేశాలకు ఆయుధ సహాయం

విదేశాలకు పంపే ఆయుధ సహాయాన్ని పెంచే విషయమై తనతో సంప్రదించటానికి సోమవారంనాడు రావలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్ కాంగ్రెస్‌లోని ఉభయపక్షాల నాయకులనూ నేడు ఆహ్వానించాడు ఈ సంప్రదింపుల్లో రక్షణ మంత్రి జాన్సన్, విదేశాంగ మంత్రి ఎచిసన్‌కూడ పాల్గొంటారు.

కమ్యూనిస్టు వ్యతిరేక దేశాలకు సహాయం చేసే నిమిత్తం కాంగ్రెసు ఇప్పటికే 1222 కోట్ల 50 లక్షల డాలర్లను ప్రత్యేకించి ఉన్నది

ఉద్యోగి పేరుతో చీరల కొనుగోలు

దగానేరానికి బందరులో ఒకనికిశిక్ష

బందరు, జూలై 26 స్థానిక అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు పి భాస్యకార్లుగారు ఈవూరి వాస్తవ్యుడు కొల్లిపర బాగయ్యచౌదరి అనే ఇం పీ కో 420 సెక్షన్ ప్రకారం నేరముచేసినందుకు 6 మాసములు కఠినశిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారముద్దాయి గత మార్చి 6 వ దో రెడ్డ పత్యనారాయణమూర్తి బట్లపాపుపల్లి బందరు తాలూకా పప్పయి ఆఫీసరుగారు కొన్ని చీరలు తీసుకు రమ్మన్నారని చెప్పి రూ 224 4-0 ఖరీదుగల 8 చెంగుగూరు పట్టుచీరెలను తీసుకొని వెళ్ళాడు ముందూరు లక్ష్మీనారాయణ అనేవర్తకునివద్ద వాటిని రూ 150/-లకు తాకట్టు పెట్టగా చీరలు అవామతులో ఖర్చు వ్రాయబడి ముద్దాయి సంతకము చేయబడినవి సత్యనారాయణమూర్తిగారు చీరలనుగాని వాటి ఖరీదు గాని యివ్వరలసినదని ముద్దాయిని ఒత్తిడి చేశారు. తాలూకా పప్పరేటు ఆఫీసుగారు కాపెప్పుడు ముద్దాయిని చీరలతోసంప్రదించలేదనీ తనపేరు చెప్పి వర్తకుని దగాచేశాడనీ పోలీసులకు రిపోర్టు చేశారు

ప్రాసిక్యూషన్ తరపున 8 [illegible] ని, ముద్దాయితరఫున 8 సాక్షులను విచారించి ముద్దాయి తాను నేరము చేయలేదు చీరలను తిరిగి తీసుకొన్నానని వాదించాడు [illegible]

(స్వ విం)

భద్రతామండలి సమావేశానికి రష్యా తిరిగిరావడానికి కారణం

ఇండియా బ్రిటనుల శాంతి సూచనపట్ల సుముఖత?

మాస్కో, జూలై 29: సోవియట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ అధ్యక్షతన మంగళవారం భద్రతామండలి సమావేశం కాగానే, కమ్యూనిస్టుచైనాకు, మండలిలో సభ్యత్వమివ్వాలని, కొరియా ప్రజా ప్రతినిధులకు సహాయం చేయాలని, మాలిక్ ప్రతిపాదించవచ్చునని, మాస్కోలోని రాజకీయ పరిశీలకుల అభిప్రాయ పడుతున్నారు బ్రిటిష్, భారత ప్రభుత్వాలు యిటీవల జరిపిన రాయబారాలూ జాటికి రష్యా యిచ్చిన సమాధానముల దృష్టిలో పెట్టుకొని, యిక్కడి రాజకీయ పరిశీలకులు, రష్యా వేసిన యీ క్రొత్తఎత్తును పరిశీలిస్తున్నారు కొరియా యుద్ధసమస్యను రాజ్య తంత్రాంగ రాయబారాలద్వారా పరిష్కరించే ప్రయత్నాలను కొనసాగించాలనే తలంపుతోనే, మాలిక్ భద్రతామండలి అధ్యక్షస్థానం స్వీకరిస్తున్నాడని వీరు అభిప్రాయ పడుతున్నారు

జనరలిస్మో స్టాలిన్ పండిట్ నెహ్రూ శాంతి సూచనకిచ్చిన సమాధానం బ్రిటిష్ రాయబారికి గ్రోమికో యిచ్చిన సమాధానం, వీటి ధోరణిబట్టే, మద్రాసుమండలి సమావేశంలో, మాలిక్ దర్శనీయాంశాల ఎజెండా సూచి స్తారని, లేక వీటోలో అనుసరిస్తున్నారు.

అమెరికాపై నిందమోపుతూ ప్రచారం సాగించడానికి, విశ్వరాజ్యసమితి నివేదికగా రష్యా మళ్ళీ ఉపయోగించుకొంటుందేమట తప్పదు అయినా స్టాలిన్ సంకల్పించిన పెద్ద ఎత్తు ఏమిటో, కేవలం ఊహించవలసిందే గాని, యేమీ తెలియరావడం లేదు

కొరియాలో శాంతి ప్రతిపాదనచేస్తాడా? దక్షిణ కొరియాకు సమితి యింకేదైనా చేసే సహాయంపై వీటో ప్రయోగిస్తాడా? లేక యుగోస్లావియా పరిస్థితి, ఫార్మోజాలలో చీనాపైనా దండయాత్రకు తన ఉపగ్రహ రాజ్యాలను ప్రేరేపింప నిశ్చయించాడా? దక్షిణ కొరియాపై దురాక్రమణ జరిగినపుడు భద్రతామండలి గైకొనిన సత్వరచర్య, యీ సందర్భంలో గైకొనబడకుండా, అధ్యక్షుని హోదాలో, మాలిక్ నిరోధిస్తాడా? అని న్యూయార్క్ డెయిలీ న్యూస్ వ్రాసింది

వివిధవర్గాల వ్యాఖ్యానాలు

మాస్కో, జూలై 28 రష్యా యిపుడు భద్రతామండలిలో తిరిగి సాట్లు కాలిపెట్టి నిశ్చయించినట్లయితే, అందుకు కారణం ఇండియా, బ్రిటన్‌లు చేసిన శాంతి సూచన పట్ల దానికి గల విశ్వాసాన్ని కొంతవరకు కాకపోతే, కొంతవరకన్నా ప్రదర్శింప నిశ్చయించు కొనడమే నని ఇప్పటి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

మార్షల్ స్టాలిన్ భారత ప్రధాని పండిట్ నెహ్రూకు ప్రత్యుత్తరం వ్రాసిన అనంతరం రష్యా ఈ నిర్ణయానికి రావడం గమనించ దగినదిగా వీరు పేర్కొంటున్నారు

రష్యా ఇప్పుడు చేసుకొన్న ఈ నిర్ణయానికి, వల్లీగ్రోమైకో సమాలోచనల కుకూడా సంబంధం ఉండివుండవచ్చునని వీరు భావిస్తున్నారు.

కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి రష్యాచేస్తున్న ప్రయత్నాలలో, ఈచర్య ఒకటైనప్పటికీనీ జోకోబ్ మల్లిక్ లేకపోవడంవల్ల ప్రతిపాదించే ఎజెండాను చూచిన తర్వాతగాని, అసలు అభిప్రాయం ఏమిటో చెప్పలేకపోవచ్చునని అనుకుంటున్నారు

అదీకాక ఈ సారి భద్రతా మండలిలో రష్యన్ నెహ్రూశాంతి ప్రతిపాదనలను గూర్చి ప్రస్తావిస్తారని, ఆలోచనలను సమితి పాటించాలని కోరగలరని తురికొందరు అనుకుంటున్నారు. ఈ ప్రయత్నంగనక భగ్నం అయితే కొరియామీద మండలి తీసుకోగల చర్యలను వీటోచేసినా చేయగలరని గూడా వీరు పేర్కొంటున్నారు

ఇతర దేశాలలో ఈ నిర్ణయాన్ని గూర్చి యే విధంగా భావిస్తున్నది ఇప్పుడు వచ్చిన వార్తల్లో స్పష్టత మాత్రమున్నది ఈ సంవత్సరానికి ఇక యుద్ధంవుండదు అని స్వీడన్‌లో అనుకుంటున్నారు

[illegible] రష్యన్‌లు వేస్తున్న ఇంకోఎత్తు అని ఈ నిర్ణయాన్ని వ్యాఖ్యానిస్తున్నాయి. యుద్ధభయం కొంతవరకు తొలగిందని హాంకాంగ్ వర్తక వర్గాలవారు, రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

లండన్‌లో ఈ నిర్ణయాన్నిగూర్చి రాజకీయ వర్గాలవారు ఈ విధంగా భావిస్తున్నారు

1, రష్యా తిరిగి కమ్యూనిస్టుచైనా ప్రాతినిధ్యం విషయం చేబడుతుంది. ఆ విషయాన్ని మాటిగా చెప్పకుండా జాతీయచైనాను గూర్చి మండలి విశ్వాసతీర్మానం అవసరమని కోరుతూ, ఆ ప్రతిపాదనను ఓటుకు పెడుతుంది జాతీయచైనాకు కావలసిన 7 ఓట్లు ఇప్పుడు రాకపోవచ్చును

2. కొరియా విషయంలో సమితి తీసుకున్న చర్య అశాస్త్రీయమని ఖండించవచ్చు

3. ట్రూమన్ తన ప్రకటనలో ఫార్మోజా విషయంలో తీసుకున్న చర్యలు చైనా పట్ల దురాక్రమణ విధానాన్ని అనుసరిస్తున్నట్లే అవుతుందని మండలిలో ఫిర్యాదుచేయవచ్చు

రష్యా ఈ రీతి మార్గాలలో ఏ ఒక్క మార్గాన్నన్నా అనుసరించవచ్చు, లేదా, అన్ని మార్గాలను అవలంబించినా అవలంబించవచ్చునని ఈవర్గాలవారు అనుకుంటున్నారు

తూర్పు, పశ్చిమ బెర్లిన్ పత్రికలు ఎటువంటి వ్యాఖ్యానాలకు దిగకుండా రష్యా తిరిగి భద్రతా సంఘసమావేశంలో పాల్గొనాలన్నదన్న వార్తనుమాత్రం ప్రకటించివూరుకున్నాయి.

ఇటలీసోషలిస్టు నాయకుడు నెన్నీ రష్యా వాస్తవిక దృక్పథాన్ని ప్రదర్శించిందని అన్నాడు.

నిమిట్జ్‌కు సమితిపిలుపు

ఢిల్లీ వర్గాలకు కారణం తెలియదట

న్యూఢిల్లీ, జూలై 29: కాశ్మీరుకు జనవాక్య నిర్ధారణాధికారిగా నియమించబడిన అడ్మిరల్ చెస్టర్ నిమిట్జ్‌ను విశ్వరాజ్య సమితి డ్యూటీకి రమ్మని పిలవడానికి గల కారణాలేవో ఇక్కడి అభిజ్ఞ వర్గాలకు తెలియపట

కాశ్మీరు మధ్యవర్తి ఇండియా, పాకిస్తానులతో చేసే సంప్రతింపులు సఫలమయే మాదిరే నిమిట్జ్‌ను పిలవడానికి కారణమని లేక పక్సన్ వార్త తెలిపింది.

ఇంకా ఢిల్లీలో వేచివున్న కాశ్మీరుమధ్యవర్తి పర్ ఓవన్ డిక్సన్ కాశ్మీరు సమస్య గురించి ఎన్ గోపాలస్వామి అయ్యంగార్‌తో ఇంకా సంభాషణలు చేశాడు. త్వరలో కరాచీకి వెళ్లి పాకిస్తాను ప్రధానితో మాట్లాడేలోగా సెహ్రూతో మళ్ళీ సంభాషిస్తాడని తెలుస్తున్నది.

కాశ్మీరు సంభాషణలలో ప్రతిష్టంభన ఏర్పడలేదన్నదానికి మించి ఆ సంభాషణలు ఏ ధోరణిలో సాగుతున్నదీ ఇక్కడి తెలియడం లేదు

కొత్తపల్లి పున్నయ్య గారి నిరాహార దీక్ష

అధికారుల పరిశీలన వాగ్దానాలు

సోంపేట జూలై 29 సాయంత్రం 5 గంటలకు శ్రీకాకుళం ఆర్ డి ఓ సోంపేట పబ్లిక్ ప్రాసిక్యూటరుతో కలిసి నిరాహార దీక్షలో ఉన్న కొత్తపల్లి పున్నయ్య గారిని కలుసుకొని, మాకన్న పురంలో హరిజనుల సమస్యలను గూర్చి చర్చించారని కొమర శంకర జానకయ్య గారు వ్రాశారు పున్నయ్య గారు తాని దీక్ష విరమించటానికి కారణమైన సంఘటనలన్నిటిని వివరించారు మాకన్న పురం హరిజనులను ఇండియా కాన్ని వివరాలు వడిగి తెలుసుకొని ఆర్ డి ఓ మాకన్న పురం వెళ్లి పరిస్థితులు పూర్తి న్యాయం జరిగేటట్లు చేస్తానని హామీ యిచ్చారు.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి కంగుల ఓబుల రెడ్డిగారు హరిజనోద్ధరణ శాఖ మంత్రితో మాట్లాడగా సత్వర చర్యలు తీసుకుంటామని చెప్పి ఆరెంకు గ్రామాలలోను పౌర అవర్నతల రద్దు చట్టము భగులు చెయ్య వలసినవని విశాఖ కలెక్టరుకు ఆదేశించారు.

సోంపేట తాలూకా, పెద్ద శ్రీరామపురం- కతకరం, ఆంపురం గ్రామాలు హరిజనులు నేడు ముఖ్యమంత్రి, హరిజనోద్ధరణ మంత్రి, బి ఎస్, మూర్తి, బి కూర్మయ్య గార్లను సోంపేటకు వచ్చి, పరిస్థితులు స్వయంగా పరిశీలించ వలసినవని కోరుతూ తంతి వార్తలు పంపినట్లు ఎమ్. కాజయ్యగారు వ్రాస్తున్నారు

చిలకలూరిపేటలో పట్టపగలు దొంగతనం

చిలకలూరిపేట, జూలై 28: ఈ మధ్య ఈ వూళ్ళో మోటారు కాగయ్య గారి ఇంట్లో పగలు 8 గంటలకు తాళములు పగులగొట్టి రూ 520/ జ, రూ 800/-ల విలువగల రత్న గొలుసును దొంగిలించారు. స్థానిక పోలీసువారికి రిపోర్టు ఇచ్చారు. దర్యాప్తు జరుగుతున్నది (స్వ వి)

కళా వెంకట్రావుగారి అసెంబ్లీ సభ్యత్వం

రాష్ట్ర కాంగ్రెసు తీర్మానంపై వ్యాఖ్య

చెన్నపట్నం, జూలై 30: కళా వెంకట్రావుగారు తమ అసెంబ్లీ సభ్యత్వానకు ఇచ్చిన రాజీనామాను రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గంవారు ఆమోదించుచూ ఉత్తరవిశాఖజిల్లాలో పార్లమెంటుకు ఏర్పడిన ఖాళీలో ఉత్తరవిశాఖ ప్రతినిధిగా ఒకరిని పంపవలెనని నిర్ణయించి ఉండిరి దానిపై కళా వెంకట్రావుగారికి పన్నిన హితవర్గములవారు ఇటుల తెలుపుచున్నారు:

"కళా వెంకట్రావుగారు మద్రాసు అసంబ్లీనుంచి రాజీనామా నివ్వవలెననియు, వారిని పార్లమెంటులుపంపించవలెననియు సెంట్రల్ పార్లమెంటరీ బోర్డువారే ఆమోదించి నిర్ణయించి ఉండిరి అంగుబల్ల మద్రాసు శాసనసభ కాంగ్రెసు పక్షమువారిని పార్లమెంటుకు ఎన్నుకోనున్నది వెంకట్రావుగారు మర్యాదకు తాము రాజీనామా చేయుచున్నామని రాష్ట్రకాంగ్రెసుకు తెలియుటకుగాను ఒక లేఖ వ్రాసిరి వారి రాజీనామాను రాష్ట్రకాంగ్రెసు పంపలేదు అట్టియెడ రాజీనామా తమకే పంపబడినట్లు భావించి దానిని ఆమోదించి మానమనుకొని, ఖాళీ ఏర్పడినదని ప్రభుత్వం ప్రకటించక పూర్వమే దరఖాస్తులు కూడా పిలవటము రాష్ట్రకాంగ్రెసువారి చిత్తస్థితిని తెలుపుచున్నది. ఒకవంక వెంకట్రావుగారి రాజీనామాను అంగీకరించుదు మరోవంక వారుపళ్ళవలసి ఉన్న ఉత్తరవిశాఖ స్థానమునకు పోటీకరిని పంపవలెనని రాష్ట్రకాంగ్రెసు వారిబుద్ధిని తెలియజేయుచున్నది."

ప్రభుత్వ బస్సు పనివారి వేతనాలు తగ్గవు

చెన్నపట్నం జూలై 29 కనీస వేతనాల చట్ట ప్రకారం తమ వేతనాలను ప్రభుత్వం యేమైనా తగ్గించు నేమోనని ప్రభుత్వ బస్సు పనివారలకు కొంత భీతి కలిగినందున ఎఫిక్షిపు ట్రాన్సుపోర్టు యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి ప్రభుత్వ ట్రాన్సు పోర్టు అధికారులు కలుసు కొని ఆ విషయమై ప్రభుత్వ ఉద్దేశ్యము తెలుసు కొన కోరిరి. ఇప్పటి పనివారికి గాని కొత్తగా చేరేవారికి గాని వేతనాలను తగ్గించే ఆలోచన యేమీ లేదని ప్రస్తుత వేతనాలే వారికి యుండునని అధికారులు తెలియపరచిరి

తెనాలి పురపాలక సంఘ అత్యవసర సభ

వార్షిక నివేదికపై తీవ్రచర్చ

తెనాలి జూలై 28 ఈనెల 25 తేదీ తెనాలిపురపాలక సంఘ అత్యవసర సమావేశము చైర్మెన్ నన్నపనేని సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగినది. 1949-50 సంవత్సరముల యొక్క పరిపాలనా నివేదిక కమీషనర్ పి. వి. సుబ్బయ్యచౌదరిగారు సభలో ప్రవేశపెట్టగా సభ్యులు తీవ్రముగా దర్శించిరి

70,000 రూ కోట్ల మరమ్మతుకు ఖర్చు పెట్టబడినది. 2 క్రొత్త బంగాలీలు నిర్మింపబడినవి. రైటింగు క్రింద 25,000 రూ ఖర్చు పెటబడెను. బజారు లన్నియు విద్యుద్దీపములతో ప్రకాశింపజేయవలెనన్న ప్రతిపాదనలు తెజవాడి ధర్మల్ స్టేషన్ నుండి సరఫరా కాలేదనే కారణంతో విఫలమైనవి. మునిసిపల్ ప్రాథమిక విద్యాపాఠశాలలో 100 కి 49 మంది పిల్లలు కేటాయించి పోగా మిగిలిన ఒక్కొక్క విద్యార్థికి 25-12 0 చొప్పున ఖర్చు పెట్టబడినది ఇవి వరకున్న పార్కులు గాక నూతనముగా కవిరాజపార్కు నిర్మింపబడినది లోగడనున్న కి టపుళ్ళ ప్లానింగ్ స్కీములతో బాటు కొన్ని స్కీములు మూతపడుటగా ప్రకటింపబడెను గత సంవత్సరమున్నూ మునిసిపల్ పన్నులు అధికముగా వసూలు చేయబడినవి

ఉన్నత విద్యాశాఖ ఆరోగ్యశాఖలు కొన్ని సంస్థలు కాంట్రాక్టులను వాటి నిర్వహణలు సరిగా నిర్వహించుటలేదని, ప్రసూతి నిమిత్త శిశుదవాఖానాలలో సరిగా పని జరుగుట లేదని, సభ్యులు తీవ్రముగా విమర్శించుచూ ఒక తీర్మానమును పెంటుమర్రు అదినారాయణగారు ప్రవేశపెట్టిరి సూర్యదేవర లక్ష్మీనారాయణగారు బలపరచిరి తీర్మానము ఆమోదింపబడెను తరువాత వార్షిక నివేదిక యొక్క చర్చను ముగించుచూ, రోడ్ల అభివృద్ధికి చెట్లను హెచ్చుగా నాటి వృద్ధిజేసి నందులకు, పన్నులు హెచ్చుగా వసూలుచేసి నందులకు, ప్రాథమిక పాఠశాలలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు కమీషనరు సి. వి. సుబ్బయ్యచౌదరి, ఇంజనీయరు టి సి శంకటస్వామిగార్లను అభినందించుచూ సదరు పరిపాలనా నివేదికను సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించిరి (స్వ వి)

కస్బా పెంటపాడు

ఈ గ్రామ పంచాయతీకోర్టు తాలూకు బాలిఅయిన 4 స్థానాలకు జూలై 24 వ జిల్లా పంచాయతీ ఆఫీసు వి రాధాకృష్ణయ్య గారి సమక్షమున యెన్నికలు జరిగాయి. తోట సుబ్బారావు, పోసిగిరి తాతయ్య, ఇంటి సుబ్బయ్య, కీతల రత్నపయ్య గార్లు పోటీ లేకుండా యెన్నికయినారు.

ఆంధ్రకాంగ్రెస్ ఎన్నికలకు 20 మంది పర్యవేక్షకులు

సిద్ధంగావుంచవలసిందని అఖిలభారత కాంగ్రెస్ కార్యాలయానికి పాటిల్ విజ్ఞప్తి?

చెన్నపట్నం, జూలై 30 ఆంధ్రదేశంలో ఎన్నికల పర్యవేక్షకులుగా 20 మందిని సిద్ధంగా ఉంచవలసినదనీ ప్రతిజిల్లావారు పర్యవేక్షకులను కోరినారనీ, పర్యవేక్షకులను పంపెదమని తాము తెలిపిఉంటిమనీ, ఆ ప్రకారం ఎప్పుడుబడితే అప్పుడు బయలుదేరటానికి 20 మంది పర్యవేక్షకులను సిద్ధంచేసి ఉంచవలసినదని పాటిల్‌గారు ఢిల్లీ అఖిలభారత కార్యాలయమును కోరినారని తెలియుచున్నది

పాటిల్‌గారి తీర్పు కొంతవరకు నేటి పాయంత్రమే విడుదల గావచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాల వారు భావిస్తున్నారు ఛట్టుగారి తీర్పులోని భాగములను పరిమానుకొని ఎన్నికలు జరిగి పోయిన చిత్తూరు, విశాఖజిల్లాల పంగతి తేల్చవలసి ఉన్నందు వలనైనా ఆలస్యమైనచో అందువల్లనే జరుగవచ్చునని సమాచారం.

ప్రతినిధుల తిరుగు ప్రయాణం

మంత్రి వెంకట్రాజా ఆలపాటి వెంకట్రామయ్య నడింపల్లి తిరుపతి రాజా అల్లూరి సత్యనారాయణరాజు గారలు జిల్లాకాంగ్రెసు ప్రతినిధులు, పెద్దలు విశ్వరాత్రి బయలుదేరి తమ తమ నివాస స్థలములకు వెళ్లిపోయినారు.

రాష్ట్ర కాంగ్రెసుకు జిల్లావారీ ప్రతినిధులు

చెన్నపట్నం, జూలై 29 ఉత్తర విశాఖ 25, దక్షిణ విశాఖ 19, తూర్పుగోదావరి 21, పశ్చిమ గోదావరి 15, పశ్చిమ కృష్ణా 8, తూర్పు కృష్ణా 7, గుంటూరు 28, మద్రాసు 4, బళ్లారి 4, చిత్తూరు 16, కడప 11, కర్నూలు 12, అనంతపురం 12, నెల్లూరు 16, ఎన్సు అఫీషియో 8 స్థానములు రాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధి స్థానములు ఉన్నవి మొత్తం 196 స్థానములు ఉన్నవి

పశ్చిమగోదావరి కాంగ్రెసు వాదులకు తాఖీదు

చెన్నపట్నం, జూలై 30 పశ్చిమగోదావరిజిల్లాలో తణుకు, పోలవరం, ఏలూరు తాలూకా కాంగ్రెసు సంఘములకు మారిన కార్యవర్గములపట్ల [illegible] పూర్వ కార్యకర్తలు తాలూకా కాంగ్రెసు నిధులను వసూలుచేయకున్నారని తమకు ఆక్షేపణ వచ్చినదనియు, ఈ విషయమై తాము ఇదివరకే వ్రాసివున్నామనియు, అడబ్బు చెల్లింపబడునట్లు రాష్ట్రకాంగ్రెసు శ్రద్ధ వహించవలసి వున్నదనియు, ఈ నెల 14 వ తేదీనుంచి 15 రోజులలోగా వారు డబ్బు కట్టనిచో కోర్టులో దావా వేసి వసూలు చేయవలసిందిగా కోరుచున్నామనియు అఖిల భారత కాంగ్రెసు సంఘమువారు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు, ఆయా తాలూకా కాంగ్రెసు సంఘములకు వ్రాసిన నోటులు తెలియచున్నది. ఏలూరు తాలూకాలో కొమ్మారెడ్డి సర్వనారాయణ వరప్రసాదరావు, పోలవరం తాలూకా ఎం రాజారావు, తణుకు తాలూకా వర్నివాయి వెంకటరామరాజు గారలకు ఈ సంగతిని తెలియజేయుచూ నోటు పుస్తకములు ఇవ్వబడినవనియు, 15 రోజులలో ఆ పనిచేయనిచో ముందుగా కొనవలసిన చర్యకు అఖిల భారత కాంగ్రెసుకు తాము వ్రాయగలమనియు రాష్ట్ర కాంగ్రెసువారు ఈ నెల 30 వ తేదీన జారీచేసినారని తెలియయున్నది.

తెనాలి తాలూకా

తెనాలితాలూకా పూర్వకాంగ్రెసు అధ్యక్షులు తాలూకా కాంగ్రెసు ధనమును ఇవ్వకున్నారనియు, వారిపై చర్యగైకొనుటకు తమకు ఉత్తర్వు లివ్వవలసినదనియు గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ఆలపాటి వెంకట్రామయ్యగారు నిన్న అఖిలభారత కాంగ్రెసువారికి ఒక దరఖాస్తును పంపుకొనిరి.

పాటిల్‌గారికి నెల్లూరు జిల్లా అధ్యక్షుని విజ్ఞప్తి

చెన్నపట్నం జూలై, 30 నెల్లూరుజిల్లాలో గడువు లోపల సక్రమమైన ఆరోపణ రాలేదనియు ఛట్టుగారు తమని నేడిక 7 తాలూకాలలో విచారణ చేయవలెనని సహకారమను వల్ల చెప్పినారో తమకు తెలియదనియు ఆనేడు తాలూకాలకేర్లు స్పష్టముగా వ్రాయలేదనియు 7 తాలూకాలలో పునఃఎన్నికలు జరుపవలెననియు వెంకటగిరి తాలూకాకుగూడా చేర్చవలెననియు, అన్ని తాలూకాలలోను పునఃవ్యవహారము ప్రారంభించవలెననియు నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ఆనం చెంచు సుబ్బారెడ్డిగారు పాటిల్‌గారికి నిన్న ఒక విజ్ఞప్తిని సమర్పించిరి

గుంటూరువారి విజ్ఞప్తి

గుంటూరుజిల్లాలో ఓటర్లజాబితా తలారోకా లేకుండా ఉన్నదనియు, అట్టిమీంది జాబితాపై కాంగ్రెసువారు తమకు అందజేయకవలెననియు అఖిలభారత కాంగ్రెసు ప్రతినిధులకు ఎన్నికల పర్యవేక్షణకు పంపవలెననియు, పిలిపించో, ప్రాతినిధ్యకర్తలైన రిటర్నింగ్ ఆఫీసర్లను మార్చవలెననియు జిల్లా కాంగ్రెసువారొక దరఖాస్తును పాటిల్‌గారికి నిన్నను పంపుకొనిరి

నాడార్-పాటిల్ సంప్రదింపులు

చెన్నపట్నం, జూలై 29: తమిళ కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ నాడార్ గారు మొన్నను పాటిల్‌గారితో కొంతసేపు సంప్రదింపులు జరిపిరి

నాడార్‌తో జరిపిన సంప్రదింపుల ఫలితముగా తాము 14 మంది తమిళులను ఆంధ్ర దేశ ఎన్నికలకు పర్యవేక్షకులుగా నియమించెదమని ఎవరో ప్రచారించినటులు రాష్ట్ర కాంగ్రెసువారు తమకు తెలిపినారనీ, ఇంతకన్న దుష్ప్రచారము మరొకటి ఉండదనిరి

విచారణలో ఒక ఘట్టము పర్యవేక్షకులభాషను గూర్చి చర్చవచ్చెను నాడారుగారు మనుష్యులను పంపించండి అని ఒకరు అడిగిరి కొంతవరకు తమ మనుష్యులను పోలీసు ఆఫీసర్లు గూడా పంపమని అంటున్నారనీ, అటులపంపిన ప్రజల భాషవారికి తెలియదనీ అందువల్ల సాధ్యమైనంతవరకు ప్రజలతో కలిసిమెలిసి ఉండగలరనే పంపెదమనిరి భాలాసాహెబ్ తరగా రిటర్నింగ్ ఆఫీసరు కొంత తరగా దాసు పాటిల్‌గారికి చెప్పబూనగా "అయ్యా తాము హైకోర్టుజడ్జిలో తుల్యులం తమరు స్థానము నుంచి దిగకూడదు. మీరేమైనా కూర్చొనితే ఏదో ఒక వర్గమువారు జత చేయగలరు" అని పాటిల్‌గారు హెచ్చరించిరి ఇంకొక రిటర్నింగ్ ఆఫీసరు అబద్ధాలాడుతున్నాడని [illegible] తాము కాంగ్రెసు వాదనేనని తెలుసుకోవలెనని కట్టుకున్న బట్టను చూపించిరి

కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికల తగాదాలు

పాటిల్‌గారి విచారణ ముగింపు

ఆంధ్రలో కాంగ్రెసు పంచాయతీ ఎన్నికల తగాదాల పరిష్కారానికి కార్యవర్గం నియమించిన పరిష్కర్త యస్ కె పాటిల్‌గారు తమ విచారణను 28 వ తేదీ రాత్రి పూర్తి చేసినారు ఈ విచారణకు సంబంధించిన వివరాలన్నీ నిన్న మొన్నటి పత్రికల్లో ప్రకటింపబడినవి వారు 28 రాత్రి జరిపిన విచారణ వివరాలను దిగువ ప్రచురిస్తున్నాం

కర్నూలు జిల్లా

కర్నూలుజిల్లాలో తగూల సందర్భమున వాయకంటి శంకరరెడ్డి, కాటాల అంకిరెడ్డి, చదుల్ల శివారెడ్డి, యాతం మహాసందిరెడ్డిగారలు ఒకపక్షమున విశ్రాంత వెంకట సుబ్బయ్య పెండెకంటి వెంకట సుబ్బయ్య, గోపవరం రామిరెడ్డిగారలు పాలకొండారెడ్డి, శివారెడ్డి, బి. ఎల్ ఎన్, గాంధీ, రామచంద్రరెడ్డి, ఎ సుబ్బారెడ్డిగారలు మరొకపక్షమున పాటిల్‌గారికి ఉభయపక్షముల వాదములను వినిపించిరి

నందికొట్కూరులో 13 మంది సభ్యులను జాబితాలో చేర్చుటకు పాటిల్‌గారు అంగీకరించిరి. ఏ, ఐ సి సి ప్రతినిధి పర్యవేక్షణ క్రింద ఎన్నికలు జరుగువరకు వాయిదాలలో తిరిగి ఎన్నిక జరుపవలెనను దానిని మన్నించెదమనియు, తిరిగి నామినేషన్లు దాఖలు చేయవలసి ఉండునవనియు, రిటర్నింగ్ ఆఫీసర్లు మార్చుటకును పాటిల్‌గారు అంగీకరించినటులు తెలియుచున్నది. కర్నూలు తాలూకాలో ఛట్టుగారు విచారణ జరిగాక పునఃపరిశీలన చేయవలెనని వారు తీసంగతిని పాటిల్‌గారు విచారించెదమన్నారు 12 మంది సభ్యులను తాము హత్యచేయలేమనియు, లిస్టు ఎక్కడ ఉన్నదనూ అంగీకరించెదమనియు పాటిల్‌గారనిరి

చిత్తూరు జిల్లా

చిత్తూరు జిల్లా తగువుల తీర్పున టి కె టి ఎస్ ఆర్ తాతాచారి, ఆర్ నాదమునిరెడ్డి, ఎం బలరామ రెడ్డి, బి. కృష్ణమూర్తిరావు కె సుబ్బ

మంగళవారం మండలి సమావేశం తీవ్ర ధోరణిలో సాగే సూచన

సోవియట్ రష్యా పునరాగమనంపై వివిధ రకాల ఊహాలు

వాషింగ్టన్, జులై 29 ఆగస్టు 1 వ తేదీ మంగళవారంనాడు సోవియట్ రష్యా ప్రతినిధి అధ్యక్షతన జరిగే భద్రతామండలి సమావేశం, ఐక్యరాజ్యసమితి చరిత్రలో కనివిని యెరుగనంత తీవ్రధోరణిలో సాగవచ్చునని, వాషింగ్టన్ అధికారులు ఊహిస్తున్నారు

జాలుగు ప్రధానలక్ష్యాలను సాధించేందుకు సోవియట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్, తనకున్న వీటో పెంటరీ అధికారాలను యావత్తూ వినియోగించి తీరుతాడు. వివాదాస్పదమైన ఓట్లు, అధ్యక్షస్థానంనుండి యివ్వగల రూలింగులు, పర్యుల యోగ్యతావిషయంలో పోటాపోటీలు, సమావేశంనుండి నిష్క్రమిస్తామనే బెదరింపులు, వీటోప్రయోగం— యివి జాకోబ్ మాలిక్ తనలక్ష్యసాధనకు ఉపయోగించే అధికార ఉపకరణములు

మాలిక్ ప్రధానలక్ష్యాలు —

1) జాతీయచైనా ప్రతినిధియైన డా॥ నియాంగ్‌కు మండలిలో తావు నిరాకరించడం

2) కమ్యూనిస్టుచైనా ప్రతినిధి మండలిలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించడం

3) ఉత్తరకొరియా దురాక్రమణ నెదుర్కొనుటకు, దక్షిణకొరియాకు సహాయం చేసేందుకు యిదివరకు భద్రతామండలి ఆమోదించిన తీర్మానాలను, అశాస్త్రీయమైనవని భద్రతామండలిచేతనే గర్హింపచేయడం, ఆ తీర్మానాలను ఉపసంహరింప చేయడం

4) భద్రతామండలిని నాటికి నూరుపాళ్లు బలపరిచేవారికిన్నీ, బలపరుద్దామా వద్దాఅని తట పటా యిస్తున్నవారికీ, మ్యాస్వర్ధరనుల్కొల్పడం"

అని అమెరికన్ అధికారులు భావిస్తున్నారు.

సోమవారం సమావేశం

సోవియట్ రష్యాలేకుండా, భద్రతామండలి కడపటిసమావేశం సోమవారంనాడు అనగా 31-వ తేదీన సమావేశమవుతున్నది.

మంగళవారం నాటి సమావేశానికి సోవియట్ ప్రతినిధి జాకోబ్‌మాలిక్ అధ్యక్షుడు కనుక తాయన అధ్యక్షస్థానం స్వీకరించుటతో యిప్పటి 7 నెలలుగా భద్రతామండలి సమావేశంపై రష్యా ప్రయోగిస్తున్న బహిష్కారం అంతమైపోతుంది

సోమవారం సమావేశంలో కొరియా యుద్ధం పర్యవసానానికురియైన వారికి, కొండికుకు [illegible] ఆలోచించబడును.

మంగళవారంనాటి సమావేశంలో ఏవిషయాలు చర్చింపబడునో, యింకా తెలియరాలేదు మళ్లీ భద్రతామండలి సమావేశంలో పాల్గొంటాము, అని, మొన్నరష్యా ప్రతినిధి తెలపని తెలంపుగా అకస్మికంగా ప్రకటన చేశాడు. సమావేశం ఎజెండావిషయం తరువాతి చెబుతానని అన్నాడు.

టాస్ వ్యాఖ్యానం

ఈనెల అధ్యక్షుడుగా ఉన్న పార్శ్వప్రతినిధి ఆర్మీసుంజే, సోమవారంనాడు భద్రతామండలి సమావేశం యేర్పాటుచేయడం వల్ల, ఆంగ్లో-అమెరికన్ కూటమి ప్రతినిధులు తెరవెనుక మంతనాలు జరుపుటకు వీలుకల్గింది ఆగస్టు 1 న జాకోబ్‌మాలిక్ అధ్యక్షత క్రింద మండలిసమావేశం జరిగే యీలోగా పశ్చిమరాజ్యాలు మండలిసమావేశం యేర్పాటు చేశాయి" అని న్యూయార్కునుండి తమ విలేఖరి పంపిన వార్తను సోవియట్ అధికార వార్తసంస్థ టాస్ ప్రచురించింది

నిన్న మెకార్థర్ నివేదికను పరిశీలించి అమోదించుటకు యేర్పాటైన మండలిసమావేశం అక్రమసమావేశమని గూడా టాస్ ప్రకటించింది ఈనివేదికను ఇండియా ఇంగ్లండు, ఫ్రాన్సు, క్యూబా, ఈక్వెడార్లు ఆమోదించాయి

'రష్యాకు భారత దేశం ఏకొత్త సూచనాచేయలేదు'

ఢిల్లీవర్గాల అభిప్రాయం

న్యూఢిల్లీ, జులై 29 మార్షల్ స్టాలిన్, డిక్టేటర్ ఎచిసన్‌లతో, భారతప్రధాని పండిట్ నెహ్రూ ఉత్తర ప్రత్యుత్తరాలు ముగిసిన తరువాత, కొరియా యుద్ధాన్ని అంతమొందించడం విషయమై భారతప్రభుత్వం రష్యాకు యేవిధమైన సూచనను పంపలేదని అధికారరీత్యా నేడిక్కడ తెలియవచ్చింది

కొరియా యుద్ధాన్ని అంతమొందించే మార్గం తెలుపుతూ భారతప్రభుత్వం రష్యాకు ఒక ప్లాను పంపినట్లు యిటీవల చికాగో ట్రిబ్యూన్ పత్రిక వ్రాసింది భద్రతామండలిలో తిరిగి రష్యా పాల్గొనుటకున్న మండలినుంచి జాతీయచైనాను బహిష్కరించుటకు ప్రత్యామ్నాయంగా, కొరియాలో యుద్ధవిరమణ జరగుటకున్న రష్యాపైన్యాలు సహా ఐక్యరాజ్యసమితి బలాలు కొరియానుండి అక్రమించుటకున్నూ, యీ ప్లానులో అవకాశం కల్పింపబడిందట.

ఇలాంటి ప్రతిపాదనను జెన్నీ భారతప్రభుత్వం రష్యాకు పంపలేదని, అధికారరీత్యా నేడిక్కడ తెలియవచ్చింది

సోవియట్ రష్యాకు అమెరికాకు యిటీవల పండిత నెహ్రూ చేసిన ప్రతిపాదనతప్ప, మరే ప్రతిపాదన యేమీ పంపడం జరుగలేదు

'కంట్రోళ్లు పోవాలి'

ప్రకాశంగారి ప్రసంగం

చెన్నపట్నం, జులై 29 "కంట్రోళ్ల సమస్య ప్రజలకు చావు బ్రతుకుల సమస్య అయినది ఈ సమస్యను పరిశీలించి, కంట్రోళ్లను తీసివేయుటకు ప్రభుత్వమునకు మార్గమును చూపించుటకు యావద్భారత సంస్థ ఒకటి అవసరము ఈ సంఘంవారా కంట్రోళ్ల నిర్మూలనకు తీవ్ర కృషి చేయవలెను" అని ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు చెన్నపట్నం పాయంత్రం మెమోరియల్ హాలులో దక్షిణ భారతీ ఐక్య సంఘ అధ్వర్యమున జరిగిన సభకు అధ్యక్షతవహించుచూ తెలిపిరి

ప్రకాశంగారు తమ ప్రసంగములో ఆహారమంత్రి ప్రధాని కంట్రోళ్లు బొగూడదని తెలిపి ఉండినారనియు, వాటినే అధికారులు పునస్థిరణ చేయుచున్నారనియు, ఈ ప్రకటనను ప్రజలు, వాణిజ్య సంస్థలు ఎదుర్కొనున్నారనియు తెలిపిరి ప్రజలు తీవ్రాందోళనను చేసినగాని ప్రభుత్వము కేలుకోదని చెప్పిరి కంట్రోళ్లు కొనసాగించవలెనను ఒక నిర్బంధోద్యోగులతో పాటు ఒక పరిపుచువారు విచారణ పొగించిరి వారు ఆంధ్ర, తెమిళ, మళయాళ జిల్లాలలో సంచారము సరిగా చేసినచో ఇట్టి నివేదికనుచేసి ఉండెడివారుకారు ఆహార మంత్రిగారు జిల్లాలో తిరిగి ప్రజల కష్టములు తెలుసుకొన్నచో, వారి అవస్థలు తెలిసెడివి ప్రజల ఆర్థికస్థితి భగ్నమగునని ఆహారమంత్రి తెలిపి వారనియు దానిని వివరించలేదనియు, ధరలు తగ్గించుటకు ప్రభుత్వము తగినయత్నము చేయలేదనియు అందుకు తగినయత్నములు చేసి కంట్రోళ్లను ఎత్తివేసిన ప్రజలు సుఖపడగలరనియు ప్రకాశంగారు తెలిపిరి

తెన్నేటి విశ్వనాథం, కోటిరెడ్డి, స్వామి పరకాలచలం చెట్టి, సుబ్రహ్మణ్యచెట్టి మున్నగు నలుగురు కంట్రోళ్లు తొలగించబడినవి అవసరమునుగూర్చి మాట్లాడిరి

ప్రకాశంగారి అధ్యక్షతన కంట్రోళ్ల నిర్మూలనసంస్థయొకటి స్థాపించబడెను కోటిరెడ్డిగారు ఉపాధ్యక్షులుగను, సంకటాచలం చెట్టి, తెన్నేటి విశ్వనాథంగారలు సంయుక్త కార్యదర్శులుగను వై. వి రమణయ్యగారు అసిస్టెంట్ కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి ఈ సంఘంపేరు "లాభాల, కంట్రోళ్ల నిరోధక సంఘం"మని నామకరణము చేయబడెను.

జనరల్ హాండీ ప్రకటన

2-వ పేజీ తరువాయి

చిచ్చాడు.

అమెరికా సైనికసామగ్రితో పశ్చిమ యూరోపీయ సైన్యాలకు శిక్షణ ఇవ్వబడుతున్నదనీ ఈ తీర్పును ఏ విధమైన లోటు లేకుండా చక్కగా కొనసాగుతున్నదనీ హాండీ చెప్పాడు.

యూరోప్‌లోని అమెరికన్ సైన్యాలకు అణ్వస్త్రాల ప్రయోగంలో శిక్షణ ఇవ్వబడుతున్నట్టు ఈ మధ్య ప్రకటించబడింది

ఇటువంటి శిక్షణ ఇవ్వడంలో ఆశ్చర్యపడవలసిందిగాని అసాధారణమైనదిగాని ఏమీ లేదనీ ప్రథమ ప్రపంచయుద్ధానంతరం విమానయుద్ధంలో శిక్షణఇచ్చినట్లే, ద్వితీయ ప్రపంచసంగ్రామానంతరం అణ్వస్త్రయుద్ధంలో శిక్షణ ఇస్తున్నామనీ పర్వ సే జాని అన్నాడు.

బ్రసెల్స్‌లో శాంతి స్థాపనకు జర్మనీనుండి సేనలు రాక

2-వ పేజీ తరువాయి

సంపంచి సహకారానికి వ్యాపిస్తూ ఆంట్వెర్ప్‌లో కూడా అంటుకొనే సూచనలుకనిపిస్తున్నయ్ బ్రసెల్స్‌లోని 700 ట్రాంబండ్లలో 90 మాత్రమే ఈ వేళ ప్రాద్దున్న వీధులలో నడుస్తున్నయ్, నడిచిన వాటిమీద ఎడాపెడా రాళ్లవర్షం కురిసింది ఆహారపదార్థాలు యితర వస్తుసామగ్రి అమ్మే దుకాణాలను రెండు గంటలసేపు తెరిచి ఉంచనిస్తామని సమ్మెదార్లు ప్రకటించడంతో గృహోణులందరూ దుకాణాలవద్ద బారులు తీర్చినంచాని పడిగాపులు కాస్తున్నారు

బ్రసెల్స్‌నుంచి ఆంట్‌వెర్ప్‌నుంచి జెర్మెరోడ్లనిన్నటిమీద అనేక గజాలమేర నూరులు మేకులు వెదజల్లారని బెల్జియమ్‌రేడియో ఈ వేళ ప్రాద్దున ప్రజలకు హెచ్చరిక చేసింది ఒక గనిలోనుంచి మందుపాతరు సామాను అపహరించ బడినట్లుగా తెలియవచ్చింది ఛార్లెరాయ్‌లో నిన్న రాత్రి 8 గురు అరెస్టు చేయబడినారు.

ఓట్టెన్‌లో విద్యుచ్ఛక్తి కర్మాగారాలలో పనిచేసే కార్మికులు సమ్మెచేశారు ట్రాంబండ్లవాళ్లు సోమవారంనుంచి సమ్మె చేస్తామని ప్రకటించారు

కౌలూన్ ప్రాంతం విడిపోవటం గురించి చర్చించటానికి కౌలూన్ కాంగ్రెసు అసెంబ్లీని సమావేశపరచటం అవుతుందని సోషలిస్టు అధ్యక్షుడు జోసెఫ్ మెర్లో, ప్రకటించాడు కంకరరాళ్లు సంపాదించి బారీసలమీద రువ్వటంతోనం బ్రసెల్స్‌లో సంక్షోభకులు రోడ్లకు రోడ్లు తవ్వివేశారు.

బ్రసెల్స్, రీజ్, వర్వియర్స్ నగరాలలో సభలు సమావేశాలు నిషేధించబడినవనీ, సంక్షుభిత ప్రాంతాలలో శాంతిరక్షణకు మిలిటరీని నియోగించటం అయిందనీ చెబుతూ బెల్జియమ్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది

లియొపాల్డురాజుకు ప్రతికూలమైన రీజ్ హైనాట్ రెబంట్ రాష్ట్రాలలో శాంతిని సంరక్షించడానికి తీసుకోవలసిన చర్యలుగురించి ప్రధానమంత్రి ఈ వేళ ఆ రాష్ట్రాల గవర్నర్లతో సంప్రతింపులు జరిపాడు

'పాకిస్థాన్ నుంచి వచ్చిన నిరాశ్రయుల సమస్యను 1500 కోట్ల రూపాయలు పరిహారమిచ్చి పరిష్కరించాలి'

అఖిలభారత శరణార్థులసభ: టాండన్ సూచన

న్యూఢిల్లీ, జులై 29 కాంగ్రెస్ వాయకుడును పం॥ రాష్ట్ర అసెంబ్లీ స్పీకరుగను అగు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ గారు యావద్భారత శరణార్థి సభలో న్యాయతీర్పరహించుచు సాధ్యమైనంతత్వరలో శరణార్థులకు పరిహారము చెల్లించుటకుగాను పెట్టుబళ్లమీద పన్ను విధించి ఆదాయపన్నుకు 1500 కోట్లరూపాయలు వసూలు చేయ లెనని సూచించిరి ఇది సాధ్యమగునని తనకు ఆర్థికశాస్త్రవేత్తలూ కొందరు ఒక ఉన్నత ప్రభుత్వోద్యోగి చెప్పెనని, దేశమునందలి పెట్టుబడిధనము 28, 000 కోట్ల నిలవయన అంచనా వేసెనని శ్రీ టాండన్ గారనిరి ఇట్టిపన్ను మనదేశములో నెన్నడు విధింపబడియుండనప్పటికి ద్రవ్యములేనిది శరణార్థులను పునరుద్ధరించుట సాధ్యముకాకపోవుచే జారీ క్షేమలాభములకై యిట్టిపన్ను విధించు టవసరమనిరి

వెంటనే శరణార్థులను పునరుద్ధరించుటకు మార్గములరయుటకుగాను యీసభ జరుగుచున్నది పాకిస్థాన సంపదలో అన్ని భాగములనుండియు వచ్చిన శరణార్థులు యీసభకు వచ్చిరి డా॥ శ్యాం ప్రసాద్ ముఖర్జీ, బెంగాల్ హిందూ మహాసభాధ్యక్షుడు శ్రీ ఎన్ సి ఛటర్జీ సింధు శరణార్థత వాయకుడు డా॥ చైతరామ్ గిద్వానీ, దేశమునందలి వివిధ శరణార్థి సంఘ ప్రతినిధులు దాదాపు 100 మంది సభలో పాల్గొనిరి

పెట్టుబళ్లపై పన్ను విధించు సూచనను గూర్చి శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ గారు మాట్లాడుచు 1,500 కోట్లనుండి 2 000 కోటవరకు విలువచేయు ఆస్తిని పాకిస్థానులోవదిలివేసివచ్చినట్లు శరణార్థులు చెప్పుచుండిరని మాయాలు పన్నులమూలమున బ్రహ్మాండమైన ఈ మొత్తమును వసూలుచేయ వీలులేదని చెప్పిరి స్వాతంత్ర్యముకొరకు అపరిమితమైన త్యాగములు చేసినట్టియు, విధిజనులయిన పడరాని బాధలు పడుచున్నటి శరణార్థులపై ప్రేమచేత ధనికులు తమ సంపదను గాలికింపవలెనని జెప్పి భారత ప్రభుత్వము ప్రజలప్రభుత్వమగుటచేత ప్రజలు దానికి తోడ్పడవలెనని

బెంగాలు శరణార్థత సమస్యకును పశ్చిమ పాకిస్థాన్ శరణార్థత సమస్యకును భేదము కలదని టాండన్ గారనిరి తూర్పు బంగాలునుండి వెళ్లిపోయిన ముస్లిములు ఆస్తులనువదిలి వెళ్లినందున బెంగాలు శరణార్థతసమస్య పరిష్కార మార్గములను సూచించి తీర్మానమునకు సభలో ముంగు ప్రతిపాదింపబడినున్న దానికి టాండన్ గారు అంగీకారము జెలిపెను

"రెండు దేశములను ఏకముచేయవలెను లేదా క్రమపద్ధతిని జవాభాను భూములను, ఇతర ఆస్తిని మార్చుకొనవలెను పరిహారమునకు తగిన యేర్పాటుండవలెను లేదా ఈ బెంగాలు శరణార్థులకు వసతులు కల్పించుటకు పాకిస్థాను భారతి యూనియను కు కివ్వవలెను. పాకిస్థాను ప్రభుత్వము ఢిల్లీ ఒడంబడికను అమలు చేయజాలకపోయెను, మైనారిటీలకు విశ్వాసముగలిగింపజాలకపోయెను" అని తీర్మానము చెప్పుచున్నది ఈతీర్మానముపై కడు చర్చజరుగును

డా॥ చైతరామ్ గిద్వానీగారు ప్రతినిధుల నాహ్వానించుచు శరణార్థులసమస్యలనగూర్చి అనగా యిండ్లు, బట్టలు, ఋణములు యిచ్చుటనగూర్చి ప్రస్తావించిరి. ఢిల్లీ ఒడంబడిక విఫలమైనదని ఆకున చెప్పుచు ఏకమార్గ శరణార్థత సంగ్రహము ప్రభుత్వమువారు అరికట్టకపోయినయెడల భారతి దేశ ఆర్థికవ్యవస్థ సంపూర్ణముగా తారుమారగునని సభ రేపటివరకు వాయిదాపడినది.

డాల్మియా హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 29 లక్షలాది శరణార్థులను భారతి ప్రభుత్వము పునరుద్ధరింపజాలకపోవుటచేత దేశమునకు ఘోరవిపత్తు రానున్నదని సేట్ రామకృష్ణ డాల్మియా గారు నేడు చెప్పిరి ఢిల్లీ ఒడంబడిక విఫలమైనదని ఆయన ఉద్ఘాటించెను

గొప్పతగ్గింపు ధరలఅమ్మకము

అతి తక్కువ ధరలలో మా కాశాదారులకు వస్త్రాలు చేయుటకుగాను ఒరిజినల్ స్విస్ లివర్ వాచీల కొత్త కళాత్మకమైనవి మాకు యివ్వడే చేరినవి 15 17 జాయల్ వాచీలన్నియు 5 సం॥ గ్యారంటీ, మిగతావి 3 సం॥ గ్యారంటీ. ప్రతివాచీతో గ్యారంటీ సర్టిఫికెట్టు అందమైన పెట్టా, మొకమలు పెట్టె ఉచితంగా వస్త్రాలు చేయబడును వాచీలు వి పి పి గా పంపబడును. ప్యాకింగు, పోస్టేజి అమ్మకంపన్ను ఉచితము

ఉచిత బహుమతులు:— ఒక్క ప్యాకింగులో యే రెండు వాచీలైనా ఆర్డరిస్తే 2 పెట్టెలో కంప్లీటుగా ఒక అమెరికన్ ఫ్లాష్‌లైట్ టార్చిలైటు ఉచితంగా వస్త్రాలు చేయబడును ఆర్డరుమీద 3 వాచీలకు ఒక పాకెట్ వాచి 4 వాచీలకు ఒక ఆఫీసు టేబిల్ క్లాక్ వస్త్రాలు చేయబడును



సెంటర్ సెకండ్ సైజు 10½

క్యాటలాగు నెం		ఖరీదు రు అ
513	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	22/-
514	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	25/
515	పూర్తి రోల్డ్‌గోల్డు ..	28/
516	క్రోం స్టీల్ బాక్ 7 జాయల్సు	35/
517	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	38/
518	పూర్తి రోల్డ్‌గోల్డు .	41/
576	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	48/-
577	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	48/
578	20 మైక్రోమ్సు గోల్డు .	58/
579	క్రోం స్టీల్ బాక్ 17 జాయల్సు	65/
580	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	70/
581	20 మైక్రోమ్సు గోల్డు ..	80/-

కర్వెట్టు సైజు 7½

క్యాటలాగు నెం		ఖరీదు రు అ
549	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	33/-
550	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	36/-
551	పూర్తి రోల్డ్‌గోల్డు ..	39/-
552	క్రోం స్టీల్‌బాక్ 7 జాయల్సు	39/-
553	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	42/-
554	పూర్తి రోల్డ్‌గోల్డు .	45/-
600	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	50/-
601	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	55/-
602	పూర్తి రోల్డ్‌గోల్డు .	60/-
605	20 మైక్రోమ్సు గోల్డు 16 జాయల్సు	65/-
606	క్రోం స్టీల్‌బాక్ 17 జాయల్సు	60/-
607	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	67/-

చిన్నది రౌండ్ సైజు 8¾

525	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	26/
526	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	29/
527	పూర్తి రోల్డ్‌గోల్డు ..	32/
528	క్రోం స్టీల్‌బాక్ 7 జాయల్సు	31/
529	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ .	34/
530	పూర్తి రోల్డ్‌గోల్డు ..	37/
582	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	55/
583	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్	60/
584	20 మైక్రోమ్సు గోల్డు ..	70/

టానూ రౌండ్ గ్లాస్ సైజు 10½

543	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	37/-
544	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	40/-
545	పూర్తి రోల్డ్‌గోల్డు ..	43/-
546	క్రోం స్టీల్‌బాక్ 7 జాయల్సు	41/-
547	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	44/-
548	పూర్తి రోల్డ్‌గోల్డు ..	47/-
591	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	58/-
592	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్	63/-
593	20 మైక్రోమ్సు గోల్డు ..	68/-

స్త్రీల సైజు 5¼

654	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	40/
655	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ .	43/
656	పూర్తి రోల్డ్‌గోల్డు ..	46/
657	క్రోం స్టీల్‌బాక్ 7 జాయల్సు	45/
658	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	48/-
659	పూర్తి రోల్డ్‌గోల్డు .	51/
672	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ 15 జాయల్సు	69/
674	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ 17 .	70/
676	పాలిష్ 9 కా॥ గోల్డు కేసు ..	120/
677	పాలిష్ 18 కా॥ గోల్డు కేసు .	140/
644	ఆల్ ప్రూఫ్ పూర్తి స్టీల్ ప్యాన్సీ రేడియంతడయల్	105/

అలారం టేబిల్ క్లాక్ (నం 668,

681	అసెంబ్లీ టేబిల్ క్లాక్ చదరం ఆకారం ప్యాన్సీ డయల్ పూర్తి క్రోం డయల్ 3½"	20/-
682	అలారం టేబిల్‌క్లాక్ డయల్ 4"	19/-
683	అలారం టేబిల్‌క్లాక్ పూర్తి క్రోం కేసు రేడియం డయల్ డయల్ 4"	21/-
684	పెద్దదా అలారం టేబిల్‌క్లాక్ రేడియం డయల్. [illegible] 2½"	35/-

SWISS WATCH CO.,
23, Sadashiv Lane, Post Box No 3552, BOMBAY 4

కాండ్లాపట్టు కాందిశీక నగర నిర్మాణానికి నిర్ణయం

శాంటాక్రుజ్ విమాన కేంద్రాభివృద్ధి: ఆర్థిక స్థాయి సంఘం ఆమోదించిన పథకాలు

న్యూఢిల్లీ, జులై 29: ఆర్థికశాఖామంత్రి అయిన శ్రీ చింతామణి దేశముఖ్ అధ్యక్షతన కింద నేడిక్కడ సమావేశమైనస్థాయి ఆర్థిక సంఘం అనేక ప్రధాన పథకాలను ఆమోదించింది అంగులో ఈ కిందివికలవు కాండ్లా రేవు సమీపంలో శరణార్థినగరం నిర్మించుట, అహమ్మదాబాదుకు టెలిఫోను సౌకర్యాలు, సంస్థానాలకు శ్రామిక రక్షణ చట్టాలు అమలు పరింపజేయుట, శాంటాక్రుజ్ విమాన కేంద్రాభివృద్ధి, హాంకాంగులో భారతీయ వాణిజ్య ప్రతినిధిని ఏర్పాటు చేయుట

ఆర్థికశాఖావారు ఖర్చుపద్దుల ప్రాధాన్యక్రమాన్ని నిర్ణయించాలని కూడా స్థాయి సంఘం తీర్మానించింది స్థాయిసంఘం ఆమోదించిన పథకాలు వాటివాటి ప్రాముఖ్యాన్ని బట్టి ముందువెనకగా అమలు జరుగుతాయి.

కచ్చిలోని కాండ్లా రేవువద్ద "గాంధీధాం" అనే పేరతో ఒక నిధిసంస్థవారు నగరం నిర్మింప తలపెట్టాడు ఈ సంస్థకు 110 లక్షల అప్పిచ్చి ఉన్నారు. నగరనిర్మాణానికి అయే 25 లక్షలలో నాలుగవ వంతు పెట్టుబడి ఇండియా ప్రభుత్వమే చేస్తున్నది కాండ్లారేవు నిర్మాణానికి నగరనిర్మాణం అనుకూలంగా ఉండేటట్లు చూడడమూ, స్థలాలపై విపరీతమైన లాభాలు తీయకుండా చూడడము ప్రభుత్వాలయం.

1949 జూలైలో బొంబాయివద్ద కె ఎల్ ఎం కాన్‌స్టలేషన్ విమానానికి ప్రమాదం సంభవించినప్పుడు విచారణసంఘంవారు శాంటాక్రుజ్ విమానకేంద్రంలో జరపవలసిన అభివృద్ధి సూచనలిచ్చారు పెద్దవిమానాలు దిగడానికి వీలుగా రన్‌వే విస్తరించాలి పెద్ద లీకన్‌రైట్లూ రాడార్ పరికరాలూ ఏర్పాటు చేయాలి దీనికి గాను 18 ఫ్రాంకుల రూపాయలవుతుంది అందులో 21, 99,000 ఈయేడు ఖర్చు చేయబడుతుంది

హాంకాంగు అతిముఖ్యమైన వ్యాపార కేంద్రం అగ్నేయాసియా దేశాలు చైనా, జపాను, ఫిలిప్పీన్స్‌లో జరిపే వ్యాపారానికి ఆ కేంద్రం ఇక్కడభారతీయవ్యాపారవాణిజ్యవేత్తలు పరిశ్రమాన్ని కాపాడవలసి ఉన్నది హాంకాంగుకు ఎగుమతిచేయబడిన ఇండియా సరుకు, నిషేధించబడిన దక్షిణాఫ్రికాకు చేరుతున్నట్లు తెలుసున్నది దీనివల్ల ఇండియాకు దాలరు అర్జన తరగడమేకాక, దక్షిణాఫ్రికాపై ఇండియా ప్రయోగించిన ఆంక్షలు దర్బల మవుతున్నవి

కార్మికశాఖవారు సంస్థానాలకు అనుకరింపజేస్తూ ఢిల్లీలో (లేకరాజస్థానలో) నూ, నాగపూరులోనూ స్థానిక కార్మిక కమిషనర్లను అధికంగా నియమిస్తారు వీరికి సామరస్యోద్యోగులతో దివ్యబడతారు.

89 లక్షల రూపాయల వ్యయంతో అహమ్మదాబాదులో 2740 టెలిఫోను లైనులను వేయిస్తున్నారు.

సుప్రీంకోర్టులో కేసులు

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల తరపున సుప్రీంకోర్టులో కేసులు నడపడానికిగాను కేంద్ర ఏజెన్సీ ఒకటి నియమించడానికి స్థాయిసంఘం అనుమతించింది ఈ ఏజెన్సీ న్యాయశాఖయొక్క సొలిసిటర్ ఉపశాఖలో ఒక ప్రత్యేకభాగంగా ఉంటుంది

నూతన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినతరువాత న్యాయానికి సంబంధించిన అనేక ధర్మసూక్ష్మాలను సుప్రీంకోర్టు విచారించవలసివస్తుంది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించిన కేసులు నడపడానికిగాను ఒక ప్రత్యేక ఏజెన్సీ ఉండి, అందులో సమర్థులూ, ఫెడరల్ కోర్టు అనుభవంగలవారూ, ప్రభుత్వ విధానమూ, రాజ్యాంగమూ ఎరిగినవారూ ఉండడం వాంఛనీయంగా భావించబడుతున్నది.

"విశాఖజిల్లా విభజనకు ఇంకా సన్నాహాలు జరుగుతున్నవి"

విలంబన విషయమై ప్రశ్నకు రిపెన్యూ మంత్రి సీతారామరెడ్డిగారి సమాధానం

చెన్నపట్నం, జులై 30 విశాఖజిల్లా విభజన ఆగస్టు 15 వ తేదీకి జరుగదని ఆందోళన బయలుదేరినదనియూ, ఈ ఆందోళనను ప్రభుత్వం వారు గమనించినారా అనియు ఆంధ్రపత్రిక ప్రతినిధి అడుగగా మద్రాసు ప్రభుత్వ రెవిన్యూమంత్రి సీతారామరెడ్డిగారు ప్రభుత్వమునకు ఈ సంగతి తెలియుననియు, జిల్లా విభజన, కొత్తజిల్లా నిర్మాణమూ సులభమైన కార్యము గాదనియు, ఏమైనా విలంబన జరిగినచో, విభజనకు ముందు జరగవలసిన సన్నాహమునకు కొంత వ్యవధి కావలసియుండుటయే కారణమనియు, ఆ పని జరుగుచున్నదనియు మరికొంత వ్యవధి అవసరమనియు తెలిపిరి.